కర్నూలు | నంద్యాల వార్త

17 నవంబర్ , 2024 ఆదివారం పేజీలు 4

ట్రాఫిక్ క్రమబద్ధీకరణకు ప్రత్యేక చర్యలు

నగరంలోని ట్రాఫిక్ ను పరిశీలించిన ఎస్పీ బిందు మాధవ్

కర్నూలు, నవంబర్ 16, ప్రభాతవార్త : జిల్లా కేంద్రమైన కర్నూలు పట్టణంలో వాహనాల రాకపోకలు, జనసంచారం అధికమవడంతో ట్రాఫిక్ సమస్య తలెత్తిందని , ట్రాఫిక్ సమస్యను పరిష్కరించేందుకు , సిసి కెమెరాల పనితీరును శనివారం పలు ముఖ్యమైన కూడళ్ళను కర్నూలు జిల్లా ఎస్పీ జి. బిందు మాధవ్ ఆకస్మికంగా పరిశీలించారు. ముఖ్యమైన కూడళ్ళల్లో ట్రాఫిక్ అంతరాయం లేకుండా సాఫీగా ప్రయాణం సాగేందుకు చేపట్టాల్సిన కార్యచరణ ప్రణాళిక పై ట్రాఫిక్ సిఐ గారికి , ట్రాఫిక్ నియంత్రణ విధుల్లో ఉన్న ట్రాఫిక్ సిబ్బంది కి జిల్లా ఎస్పీ పలు సూచనలు చేశారు. కర్నూలులోని నగరంలోని పలు ముఖ్యమైన రద్దీ ప్రాంతాలైనా సి.క్యాంపు, నంద్యాల చెక్ పోస్టు, గాయత్రి ఎస్టేట్ వై జంక్షన్ , ఎన్టీఆర్ సర్కిల్ , ట్రాఫిక్ సిగ్నల్స్ , ట్రాఫిక్ రద్దీ సమస్య గురించి ఆరా తీశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీతో పాటు సిఐలు ప్రసాద్, అబ్దుల్ గౌస్, ట్రాఫిక్ సిఐ మన్సురుద్దీన్ , ట్రాఫిక్ ఆర్ ఎస్సై హుస్సేన్ ఉన్నారు.

లోకాయుక్త హెచ్ఆర్సీలను.. జిల్లాలోనే ఉంచాలి

కలెక్టర్ కు వినతిపత్రం ఇచ్చిన వైఎస్సార్ సీపీ నాయకులు

కర్నూలు, నవంబర్ 16, ప్రభాతవార్త : వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు జిల్లాకు వచ్చిన న్యాయ సేవా సంస్థలను జిల్లా నుంచి తరలించరాదని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కర్నూలు జిల్లా అధ్యక్షులు ఎస్పీ మోహన్ రెడ్డి, నంద్యాల జిల్లా అధ్యక్షులు కాటసాని రాంభూపాల్ రెడ్డి ల బృందం కలెక్టర్ ను కోరారు. ఆ మేరకు వారు శనివారం మధ్యాహ్నం కలెక్టరేట్ కార్యాలయంలో కలెక్టర్ ను కలిసి వినతిపత్రం సమర్పించారు. జిల్లా అభివృద్ధికి బాటలు పడేవిధంగా ఏర్పాటు చేసిన లోకాయుక్త, హెచ్ఆర్సీ, లా యూనివర్సిటీలను జిల్లా నుంచి తరలించరాదని కలెక్టర్ ను కోరారు. జిల్లా ప్రజలు జిల్లా అభివృద్ధికి సంబంధించి ఆ సంస్థల ఏర్పాటు విషయంలో సంతోషంగా ఉన్నారని .. ప్రస్తుతం వాటిని తరలించడం బాధాకరమని అన్నారు. అదేవిధంగా కూటమి ప్రభుత్వ హయాంలో కొన్ని ప్రజా వ్యతిరేక నిర్ణయాలు కూడా తీసుకుంటున్నారని అలాంటి నిర్ణయాలతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని వారు వివరించారు. ఏది ఏమైనా లోకాయుక్త హెచ్ఆర్సీ, లా యూనివర్సిటీలను జిల్లాలోనే ఉంచాలని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నేతలు కలెక్టర్ కోరారు. ఈ కార్యక్రమంలో కర్నూలు నగర మేయర్ రామయ్య, మాజీ గ్రంథాలయ సంస్థ చైర్మన్ సుభాష్ చంద్రబోస్ ఇతర వైసిపి నేతలు పాల్గొన్నారు

అన్నదాత గుండెల్లో.. వాయు'గండం'..!



- వాతావరణం మారడంతో వరి రైతుల్లో ఆందోళన..
- తుఫాన్ కారణంగా కురుస్తున్న వర్షాలు..
- వాతావరణంలో చోటు చేసుకున్న విభిన్న పరిస్థితులు..
- నూర్పిళ్లుల్లో వరి పంట..
- రోజురోజుకు పడిపోతున్న ఉష్ణోగ్రతలు..

"బంగాళఖాతంలో ఏర్పడిన అల్పపీడనం ప్రభావం రైతుల గుండెల్లో ఆందోళనకు గురి చేస్తోంది..రైతులు వరికోతలకు సిద్ధమవుతున్న తరుణంలో వాయిగుండం ఏర్పడడంతో కొంప ముంచుతుందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు..తీరాల వైపు ఈ వాయుగుండం కదలే అవకాశం ఉండడంతో వర్షాలు కురిసే అవకాశం ఉన్నట్లు వాతావరణం శాఖ వెల్లడిస్తోంది..దీంతో శుక్ర, శనివారంలలో ఒక్కసారిగా వాతావరణం మారిపోయింది.. చలిగాలుల తీవ్రత పెరిగింది..వ్యవసాయ సాగులో అనేక ఒడుదుడుకులు ఎదుర్కొంటున్న రైతన్నలు ఈసారి వరి సాగు సవ్యంగా సాగిందనుకునే లోపే పంటకోత దశలో వరుణుడు వణికిస్తున్నాడు..ఆరుగాలం కష్టించి పండించిన పంటను రక్షించుకునేందుకు ఆగమేఘాల మీద రైతులు కోతలకు సన్నద్ధమయ్యారు.. కళ్లాల్లో ధాన్యం, మరోపక్క ముమ్మరంగా సాగుతున్న వరికోతలు.. చేసేది లేక రైతులకు యంత్రాలే దిక్కయ్యాయి..చేతికొచ్చిన పంటను కాపాడుకోవడానికి రైతులు నానా కష్టాలు పడుతున్నారు"

కోసిగి, నవంబరు16, ప్రభాతవార్త: తాజాగా నైరుతి బంగాళఖాతంలో కొనసాగుతోన్న తీవ్ర అల్పపీడనం వాయిగుండంగా మారింది. దీంతో వాతావరణం ఒక్కసారిగా మారి పోయింది.. రానున్న రెండు రోజుల్లో మోస్తారు వర్షంతో పాటు, భారీ వర్షాలు పడే అవకాశం ఉండటంతో పాటు, బలమైన గాలులు వీచే అవకాశం కూడా ఉందని వాతావరణ కేంద్రం హెచ్చరిస్తోంది..

ఆందోళన చెందుతున్న రైతులు: వాయుగుండం ప్రభావంతో ఆకాశం మేఘావృత్తమై ఉండటం, అక్క డక్కడా చినుకులు పడుతుండడంతో రైతులు ఆందోళన చెందుతున్నారు.. జిల్లాలో కొన్నిచోట్ల వరికోతలు మొదలు కాగా, మరి కొన్ని ప్రాంతాల్లో కోతలకు సిద్ధమవుతు న్నారు.. దీంతో వరిపంటను సురక్షిత ప్రాంతాలకు చేరవేసేందుకు రైతులు నానా ఇబ్బందులు పడుతున్నారు.. ప్రభుత్వం జిల్లాలో ధాన్యం కొనుగోళ్ల చేపట్టేందుకు సిద్ధమయిన్నట్లు తెలుస్తోంది.. ఈ లోపల వరి కోతలు ముమ్మరంగా జరగనున్నాయి.. రైతులు హడావుడిగా యంత్రాలతో వరి కోతలకు స్దిమవుతున్నారు.. ఇంతలో బంగాళఖాతంలో ఏర్పడిన అల్పపీడనం రైతుల పాలిట శాపంగా పరిణమించింది.. చేతికి వచ్చిన పంట దక్కకుండా పోతుందేమోనన్న భయం రైతుల్లో కనిపిస్తుంది..తేమ శాతం నిబంధనతో ఆర్బీకేలల్లో కొనుగోలు చేయడం లేదని చెబుతున్నారు..

వణికిస్తున్న చలిగాలులు: జిల్లాలో చలిగాలుల తీవ్రత పెరిగింది.. శుక్రవారం ఉదయం నుంచి వాతావరణంలో పెరుమా ర్పులు సంభవించాయి.. ఈ కారణంగా చలి తీవ్రత విపరీతంగా పెరిగింది.. శనివారం నుంచే మబ్బు లతో కూడిన వాతావరణం కనిపిం చింది.. సాధారణంగా నవంబరు నెలలో చలి తీవ్రత పెరుగుతుంది.. అయితే అల్పపీడనం ప్రోణి కారణం గా చలిగాలులు పెరగడంతో ప్రజలు భయాందోళనలు చెందుతున్నారు.. రోజు రోజుకు ఉష్ణోగ్రతలు పడిపోతుండడంతో.. వాకింగ్‌కు వెళ్లేవారు.. తెల్లవారుజామున స్నానమాచరించే...

• వివరాలు 2లో

రోడ్డు ప్రమాదంలో యువకులకు తీవ్ర గాయాలు

కొత్తపల్లి, నవంబర్ 16, ప్రభాతవార్త: కొత్తపల్లి మండల కేంద్రంలో ట్రాక్టర్ ద్విచక్రవాహనం ఢీకొని ఇద్దరు యువకులకు గాయాలు అయ్యాయి. స్థానికులు తెలిపిన కొత్తపల్లి గ్రామానికి చెందిన మనూ ్ర పాములపాడు మండలంలోని మద్దూరు గ్రామానికి చెందిన ఇర్ఫాన్‌లు ద్విచక్రవాహనంపై కొత్తపల్లి నుంచి మద్దూరు వెళ్తుండగా కొత్తపల్లి సమీపంలో ద్విచక్రవాహనం, ట్రాక్టర్ ఎదురేదురుగా ఢీకొన్నాయి. దాంతో ఇద్దరు యువకులకు తీవ్రగాయాలు అయ్యాయి. వెంటనే స్థానికులు 108 వాహనంలో ఆత్మకూరు ప్రభుత్వాసుపత్రికి తరలించారు. అక్కడి నుంచి మెరుగైన చికిత్సకోసం కర్నూలుకు తరలించినట్లు వారు తెలిపారు.

మహిళల చట్టాలపై అవగాహన అవసరం

– డోన్ సీనియర్ సివిల్ కోర్టు జడ్జి ఎస్. తంగమణి

వెల్దుర్తి, నవంబర్16, ప్రభాతవార్త మహిళల చట్టాలపై ప్రతి ఒక్కరికి అవగాహన అవసరమని డోన్ సీనియర్ సివిల్ కోర్టు జడి ్జ,మండల లీగల్ సర్వీస్ కమిటీ ఛైర్మెన్ ఎస్. తంగమణి అన్నారు.స్థానిక ఎంపిడిఓ కార్యాలయంలో శనివారం జాతీయ మహిళ కమీషన్,జిల్లా న్యాయ సేవాధికార సంస్థ వారి ఆధ్వర్యంలో మహిళ న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించారు.ఈ సదస్సుకు ముఖ్యఅతిథిగా హాజరైన డోన్ జడ్జి తంగమణి మేదంకు ఇఓఆర్డీ రవికిశోర్,ఐసిడిఎస్ సిడిపిఓ లూక్, సూపర్‌వైజర్లు, సిబ్బంది పూలబోకెలు అందించి స్వాగతం పలికారు.ఈ సందర్భంగా మహిళ కార్మికులతో ఏర్పాటుచేసిన న్యాయవిజ్ఞాన సదస్సులో డోన్ సీనియర్ సివిల్ కోర్టు జడ్జి ఎస్. తంగమణి మాట్లాడుతూ మహిళల రక్షణకు రాజ్యాంగం ప్రత్యేక చట్టాలు రూపొందించిందన్నారు. మహిళల సంరక్షణ చట్టాలపై అవగాహన కల్పించారు. మహిళలకు తగు సూచనలు,సలహాలు ఇచ్చారు. అనంతరం ఐసిడిఎస్ ప్రాజెక్టు కార్యాలయాన్ని డోన్ జడ్జి సందర్శించారు.ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ సుహాసినమ్మ,ఇఓఆర్డీ రవికిషోర్,ఎస్సై అశోక్,అడ్వకేట్లు ఎం.గోపాల్‌రెడ్డి,ఎం.కుమారి, ఐసిడిఎస్ సిడిపిఓ లూక్ తదితరులు పాల్గొన్నారు.

సభ్యత్వ నమోదులో.. తెలుగు తమ్ముళ్ళ రసాభాస..!

- : ఆరునెలలైనా ఏమి చేయడం లేదని ధ్వజం
- : తెలుగు తమ్ముళ్ళలో అసంతృప్తి జ్వాలలు
- : గుర్తింపు లేదని టిడిపి కార్యకర్తల అక్కసు
- : సమావేశంలో నాయకులపై ధ్వజమెత్తిన కార్యకర్తలు

ప్యాపిలి పట్టణంలోని షాదీఖానాలో శనివారం తెలుగు తమ్ముళ్ళ రసాభాసా మధ్య టిడిపి సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని నిర్వహించారు. సభ్యత్వ నమోదు కార్యక్రమానికి హజరైన ఎమ్మెల్యే కోట్ల సూర్యప్రకాశ్‌రెడ్డి తనయుడు యువనేత కోట్ల రాఘవేంద్రరెడ్డి సమక్షంలోనే సైకిల్ నేతలపై కార్యకర్తలు ధ్వజమెత్తారు. టిడిపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఆరు నెలలు అవుతున్నప్పటికి గ్రామాలలో టిడిపి విజయం కోసం కష్టపడిన తమకు ఎటువంటి ప్రాధాన్యత ఇవ్వడం లేదని తెలుగు తమ్ముళ్ళు బహిరంగంగానే దుమ్మెత్తిపోశారు.

ప్యాపిలి నవంబరు16ప్రభాతవార్త: ప్రతి గ్రామంలో తెలుగు తముళ్ళు మధ్య నెలకోన్న వర్గపోరుతో అసంతృప్తిగా ఉంటూ అధిష్టానంపై మండి పడుతున్నారు. ప్యాపిలి మండలంలోని గ్రామాలలో టిడిపిలో మూడు వర్గాలుగా ఏర్పడి ఎవ్వరికి వారే అధిపత్య పోరుకు ప్రయత్నించడం వల్ల ఎవ్వరికి ఎటువంటి న్యాయం చేయాలో అర్థం కాక నేతలు తలలు పట్టుకుంటున్నారు. ప్యాపిలి మండలంలోని పలు గ్రామాలలో నేటికి పీల్డ్ అసిస్టెంట్లు, డీలరు షిప్‌లు, నామినేటేడ్ పదవులలో భర్తీలో కూడ నాయకులు, కార్యకర్తల మధ్య కోట్లాటలే నెలకోన్నాయని చెప్పవచ్చు. డోన్ నుండి పోటి చేసిన కోట్ల సూర్యప్రకాశరెడ్డి విజయం కోసం ఏకమైన వర్గాలు నేడు గ్రామాభివృద్ధి కోసం ఏకతాటిపై రాలేక పదవులు, పోస్టుల కోసం ముష్టియుద్దాలకు సిద్ధపడుతున్నారు. అధికారపక్షానికి చెందిన నేతల మధ్య నెలకోన్న అధిపత్యపోరును ప్రతిపక్షనేతలు ఆసక్తిగా తిలకిస్తున్నారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఉన్నప్పటికి తమకు ఎటువంటి పనులు కావడం లేదని టిడిపి శ్రేణులు ఆవేధన వ్యక్తం చేశారు. ఆరు నెలలైనప్పటికి కనీసం గ్రామాలలో డీల్లర్లను మార్చలేని దుస్థితి నెలకోందని వాపోయారు. దీనికి తోడు ఆదాయం వచ్చే పదవులు, పోస్టుల కోసం తెలుగు తమ్ముళ్ల మధ్య ప్రచ్ఛన్న యుద్ధమే జరుగుతోందని చెప్పవచ్చు. పల్లెసీమల్లో సైకిల్ వర్గీయుల మధ్య జరుగుతున్న అధిపత్య పోరుతో గ్రామాలలో సమస్యలు పరిష్కారానికి నోచుకోవడం లేదు. దీనికి తోడు అగ్రనేతలే అధిపత్యం కోసం ఆదాయ వనరులకు పోటి పడుతుంటే తమ వరకు ఏమి వస్తాయని టిడిపి చోటా నాయకులు బహిరంగంగానే చర్చిస్తున్నారు. తెలుగు తమ్ముళ్ళ అసంతృప్తి మధ్యనే సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని మొక్కుబడిగా నిర్వహించి నాయకులు తుస్సు మన్నారు. గ్రామాలలో తెలుగు తమ్ముళ్ళ మధ్య నెలకోన్న వర్గపోరు నివారించక పోతే భవిష్యత్తులో సైకిల్‌కు శాపంగా మారుతుందని అభిమానులు సెలవిస్తున్నారు. ఇప్పటికైన అగ్రనాయకత్వం వర్గపోరు నివారణ చర్యలు తీసుకుంటారని తెలుగు తమ్ముళ్ళు ఆశిస్తున్నారు.

ప్రజా ప్రగతికి వంద రోజుల ప్రణాళికలు

: విజన్ డాక్యుమెంట్ ను దృష్టిలో పెట్టుకొని లక్ష్యాలు ఉండాలి కలెక్టర్ పి. రంజిత్ బాషా

కర్నూలు, నవంబర్ 16, ప్రభాతవార్త : ప్రజల అవసరాలు తీర్చే విధంగా వంద రోజుల ప్రణాళికలు ఉండాలని జిల్లా కలెక్టర్ పి. రంజిత్ బాషా అధికారులను ఆదేశించారు. శనివారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో వంద రోజులు లక్ష్యాల పురోగతిపై జిల్లా అధికారులతో కలెక్టర్ సమీక్షా సమావేశం నిర్వహించారు.. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ వంద రోజుల ప్రణాళికలు మొక్కుబడిగా ఉండకూడదన్నారు.. ప్రజల అవసరాలక నుగుణంగా, విజన్ డాక్యు మెంట్ ను దృష్టిలో పెట్టుకొని ప్రణాళికలు రూపొంది ంచుకోవాలన్నారు.. ఈ మేరకు జనవరి 2025 నుండి మార్చి 2025 వరకు రూపొందించే తదుపరి 100 రోజుల ప్రణాళిక లక్ష్యాలు నిర్దేశించుకోవాలని కలెక్టర్ సూచించారు. సమీక్షలో భాగంగా వివిధ శాఖల పురోగతిపై కలెక్టర్ మాట్లాడుతూ ఏపీ మైక్రో ఇరిగేషన్ ప్రాజెక్టు కు సంబంధించి రైతు రిజిస్ట్రేషన్ లు చేయడంలో వెనుకబడి ఉన్నారని,పురోగతి చూపించాలని కలెక్టర్ ఆదేశించారు. నగర కార్పొరేషన్, మున్సిపాలిటీల్లో నగరవనం, నగర వాటికల ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని, ఆదోని సబ్ కలెక్టర్, ఆర్డీఓలు 10 కి.మీ లోపు స్థలాలను గుర్తించాలని కలెక్టర్ ఆదేశించారు.. జిల్లాలో సీడింగ్ నుండి హార్వెస్టింగ్ వరకు డ్రోన్ లను ఉపయోగించి చేపట్టిన చర్యల వివరాలతో నివేదిక ఇవ్వాలని జిల్లా వ్యవసాయ శాఖ అధికారిని ఆదేశించారు..జిల్లాలో వెయ్యి ఎకరాల్లో గడ్డి పెంపకానికి ప్రభుత్వం మంజూరు చేశారని, ఈ అంశంపై లబ్దిదారులను త్వరితగతిన గుర్తించి, గడ్డి పెంపకానికి చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు.జిల్లాలో 300 ఎకరాల్లో ఆయిల్ పామ్ లక్ష్యాన్ని త్వరితగతిన సాధించాలని కలెక్టర్ ఉద్యాన శాఖ అధికారిని ఆదేశించారు. పుచ్చకాయలమడ లో ముఖ్యమంత్రి గారి పర్యటన సందర్భంగా ఇచ్చిన హామీలకు సంబంధించిన పనులను త్వరితగతిన పూర్తి చేయాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. సమావేశంలో జాయింట్ కలెక్టర్ డా.బి.నవ్య, అసిస్టెంట్ కలెక్టర్ చల్లా కళ్యాణి, సబ్ కలెక్టర్, ఆర్డీవోలు, సిపివో హిమ ప్రభాకర్ రాజు, జిల్లా అధికారులు,మునిసిపల్ కమిషనర్లు తదితరులు పాల్గొన్నారు.

శ్రీశైలక్షేత్రంలో పోలీసుల సేవలు.. అభినందనీయం

శ్రీశైలంప్రాజెక్టు,నవంబర్16,ప్రభాతవార్త : అష్టధశ జ్యోతిర్లింగ క్షేత్రమైన శ్రీశైల మహా పుణ్యక్షేత్రంలో పోలీసులు సేవలు అబినందనీయంగా కొనసాగుతున్నాయి.ఈ నెల 2వ తేది నుండి శ్రీశైలంలో కార్తిక మాసోత్స వాలు ప్రారంభంకావడం జరిగింది. ఈ నేపథ్యాలోనే ఏపి డిజిపి ద్వారక తిరుమలరావు మరియు కర్నూలు డిఐజి కోయ ప్రవీణ్ వార్ల ఆదేశాల మేరకు నంద్యాల జిల్లా ఎస్పి అధిరాజ్ సింగ్ రాణా స్వీయ పర్యవేక్షణలో శ్రీశైలం మహాపుణ్య క్షేత్రంలో పటిష్టమైన భద్రత పరమైన ఏర్పాట్లు చేయడం జరిగింది.భద్రత పరమైన వాటిపై ఆత్మకూరు డిఎస్పి రామాంజీనాయక్ ప్రత్యేక శ్రద్ధ వహించి 300 మంది పోలిసులకు శ్రీశైలంలో విధులను కేటాయించి క్షేత్ర పరిదిలో పర్యటిస్తూ తగు సూచనలు చేయడం జరుగుతుంది.శ్రీశైలంకు భక్తులు పెద్ద సంఖ్యాలో తరలివచ్చే ప్రాంతాలైన హైదరబాద్ మరియు విజయవాడ రహదారి మార్గంలో ట్రాపిక్ అంతరాయం కలుగకుండా,క్షేత్రంలో భక్తుల వాహనాలకు పార్కింగ్ స్థలాలకు ఇబ్బందులు లేకుండా,దేవాలయం క్యూలైన్స్‌లో బందోబస్తు ఏర్పాట్లు చేయడం,ఆర్టిసి బస్టాండు,నందిసర్కిల్,హటకేశ్వరం,సాక్షిగ ణపతి ఆలయం, లింగాలగట్టు, నందిమండపం,దాసరి అన్నదానసత్రం, పాతాళగంగ వద్ద,నంది మండపం సర్కిల్,జేసి కాటేజి దగ్గర తదితర ప్రాంతాల్లో గట్టి భద్రతను ఏర్పాటు చేసి బారికేడ్స్ ఏర్పాటు చేయడం జరిగింది.అదే విధంగా శ్రీశైలంలో కార్తిక పౌర్ణమినాడు జ్వాలతోరణం,కృష్ణనధి జలహరతి, పుష్కరిణి వద్ద దశవిధ హరతులు, లక్షదీపార్చనలో భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలుగకుండా పటిష్టమైన భద్రతను ఏర్పాటు చేసారు.ఈక్రమంలోనే ఈనెల 9వ తేదిన ఏపి ముఖ్యమంత్రి నారాచంద్రబాబునాయుడు శ్రీశైలంలో సి-ప్లేన్‌ను ప్రారంబించిన నేపథ్యం,మల్లన్న దర్శనం చేసుకున్న క్రమంలో ఎటువంటి అవాంచనీయ సంఘటనలు చోటుచేసు కోకుండా విజయవంతంగా భద్రతను ఏర్పాటు చేయడం జరిగింది.ఈ సందర ్భంగా క్షేత్రంలో పోలిసుల సేవలను భక్తులు,క్షేత్రవాసులు,ఉధ్యోగులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.ఈ క్రమంలోనే భద్రతపరమైన ఏర్పాట్లలో విధులను నిర్వర్తిస్తున్న పోలిసులకు భక్తులు, క్షేత్రవాసులు సహకరిస్తున్నందుకు ఆత్మకూరు డిఎస్పి రామాంజీనాయక్ ప్రత్యేక దన్యవాదములు తెలిపారు.

గూడూరు తాశీల్దార్ కార్యాలయంకు.. మోక్షం ఎప్పుడో..!

- దశాబ్దకాలంగా ట్రెజరరీ కార్యాలయంలోనే .. విధులు
- అధికారులకు, ప్రజలకు తప్పని ఇబ్బందులు
- కూటమి ప్రభుత్వంలో నైనా .. దశ మారెనా..!!

గూడూరు,నవంబర్ 16, ప్రభాతవార్త ః గత దశాబ్దకాలంగా గూడూరు తాశీల్దార్ కార్యాలయం విధులన్నీ స్థానిక ట్రెజరరీ కార్యాలయంలోనే కొనసాగిస్తున్నదంతో ఇటు అధికారులకు, అటు ప్రజలకు తీవ్ర ఇబ్బందులు తలెత్తుతున్నాయి. గత వైసీపీ ప్రభుత్వంలో నూతన తాశీల్దార్ కార్యాలయం ఏర్పాటుకు మంజూరు చేసిన 90 లక్షల రూపాయలతో భవన నిర్మాణాలు పూర్తి చేయలేమని కాంట్రాక్టుర్లు ముందుకు రాకపోవడంతో ఆ రోజు నుంచి భవన నిర్మాణాలకు బ్రేక్ పడింది. దీంతో తాశీల్దార్ కార్యాలయ నిర్మాణ పనులు ఎక్కడివక్కడే నిల్చిపోయాయి. ఆ రోజు నుంచి నేటి వరకు కూడా కార్యాలయ కలాపాలన్నీ ట్రెజరరీ కార్యాలయంలోనే తాశీల్దార్‌తో పాటు ఆర్. ఐలు, విఆర్వోలు, సర్వేయర్లు, సినియర్ అస్టిస్టెంట్,జూనియర అసిస్టెంట్‌లతో పాటు కంప్యూటర్ విభాగం పనులకు సంబంధించిన విధులన్నీ ఇరుకైన ట్రెజరరీ కార్యాలయంలోనే కొనసాగించడం గమనార్హం. ఈ విషయంపై అనేక సార్లు గూడూరు మండల ప్రజలంతా తాశీల్దార్ కార్యాలయంను నూతన భవనం నిర్మాణం ఏర్పాటుకు అవసరమైన నిధులను మంజూరు చేయాలని ప్రభుత్వ దృష్టికి తీసుకుపోయినా పట్టించుకున్న పాపాన పోలేదు. ఇలా ఏళ్లతరపడి మరమ్మత్తుకు నోచుకోని తాశీల్దార్ కార్యాలయం గ్రహణం పట్టిదాని వల్ల నిల్చి పోవడతో ..కూలిన భవనాల మధ్య మిగిలిన మొండి గోడలు దర్శనమిస్తున్నాయి. అందుకే ప్రస్తుత కూటమి ప్రభుత్వంలోనే గూడూరు నూతన తాశీల్దార్ కార్యాలయం ఏర్పాటుకు అవసరమైన నిధులను మంజూరు చేసి భవన కార్యాలయంకు మోక్షం కలిగించాలని మండల ప్రజలంతా కోరుతున్నారు.

అన్నదాత గుండెల్లో.. వాయు'గండం'..!

(మొదటి పేజీ తరువాయి) :

అయ్యప్ప స్వాములు కూడా చలి తీవ్రతను తట్టుకోలేక ఇబ్బందులు పడుతున్నారు..

వరి ధాన్య కొనుగోలు కేంద్రాలు కరువు: కోతలు ప్రారంభమైనా ఎక్కడ కూడా వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల జాడ లేదు..ఈ ఏడాది నుంచి రైతు భరోసా కేంద్రాల ద్వారానే కొనుగోలు చేయాలనే నిబంధనలతో బియ్యం మిల్లర్లు నేరుగా ధాన్యం కొనేందుకు ముందుకు రావడం లేదు..ధాన్యం కొనుగోలుకు మార్గదర్శకాలతో జీవో నెం. 10 విడుదల చేసారు.. అనేక ఆంక్షలతో రైతు భరోసా రేంద్రాల్లో ధాన్యం కొనుగోలు రైతులకు ఇబ్బందికరంగా మారిందని చెప్పవచ్చు..బయట మార్కెట్ కంటే దర తక్కువ రావడంతో పాటు సకాలంలో సొమ్మును చెల్లించకపోవడంతో అనేక చోట్ల రైతులు ఇప్పటికే ఆందోళన చేపట్టారు..

అరకొరగా ఈకేవైసీ: ఈ క్రాప్ నమోదై, ఈకేవైసీ పూర్తయిన రైతుల నుంచి మాత్రమే ధాన్యం కొనుగోలు చేసి వారి ఖాతాల్లో నేరుగా నగదు జమ చేస్తామని అధికారులు చెబుతున్నారు..ఇప్పటి వరకు జిల్లాలో ఉన్న రైతు భరోసా కేంద్రాల్లోని పరిధిల్లో కేవలం 77 శాతం మాత్రమే ఈకేవైసీ పూర్తయినట్లు అంచనా..

షరాఫ్‌బజార్‌లో ట్రాఫిక్ జామ్..

– ట్రాఫిక్ నియంత్రణ కష్ట సాధ్యమేనా..?

– ఇబ్బందులు పడుతున్న ప్రజలు

ఆదోనిలీగల్, నవంబర్16, ప్రభాతవార్త; ఆదోని పట్టణంలో రోజురోజుకు ట్రాఫిక్ అస్తవ్యస్తంగా మారుతోంది. పేరుకు రెండో ముంబాయిగా పేరొందిన ఆదోని పట్టణంలో ముఖ్యంగా బంగారు బజార్ (షరాఫ్ బజార్)లో ప్రతిరోజూ విపరీతమైన ట్రాఫిక్ కొనసాగుతుంది. కానీ అక్కడ ట్రాఫిక్ నియంత్రణ చేసే పోలీసు యంత్రాంగం కనుమరుగయ్యింది. ఆదోనిలో ట్రాఫిక్ నియంత్రణ అదుపు కావడం ఊహించలేని పరిణామంగా ప్రజలు పేర్కొంటున్నారు. రోడ్లు అంతంత మాత్రంగానే ఉన్నాయని, ఇక వాహనాలు, పాదాచారులు ఈ రోడ్లలో సంచరించాలంటే నరకం అనుభవిస్తున్నారు. ట్రాఫిక్ నియంత్రణ చేసే అధికార యంత్రాంగం కూడా భారీ ప్రయత్నాలు చేస్తున్నా... ట్రాఫిక్ అదుపు కావడం లేదు. ఆదోనిలో జనాభా పెరిగే కొద్దీ ట్రాఎఫక్ రోజురోజుకు విపరీతంగా పెరిగిపోతోంది. అరకొర సిబబ ందితో పట్టణ జనాభాను అరికడుతున్న ట్రాఫిక్ సిబ్బంది సేవలు ప్రశంసనీయమని పట్టణ ప్రజలు పేర్కొంటున్నారు. ఏదేమైనా ఆదోని పట్టణంలోని షరాఫ్‌బజార్‌లోని ట్రాఫిక్ నియంత్రణ చాలా కష్టతరంగా మారింది. అసలే ఇరుకు రోడ్లు, వ్యాపారవేత్తలు తమ వాహనాలను అదే రోడ్లలో పార్కింగ్ చేస్తున్నారు. దీనివల్ల బంగారం కొనుగోలు చేసే కస్టమర్లు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. ఈ ప్రాంతంలో వన్ టౌన్ పోలీస్‌స్టేషన్ సమీపంలో ఉన్నా ట్రాఫిక్ నియంత్రణ కావడం లేదు. జిల్లా ఎస్పీ స్పందించి ఆదోని ట్రాఫిక్ పోలీస్‌స్టేషన్‌లో సిబ్బంది కొరతను తీర్చాలని, ఆదోని పట్టణ ట్రాఫిక్‌ను నియంత్రించేలా చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

కార్మికుల సమస్యలను పరిష్కరించాలి



పాములపాడు, నవంబర్ 16, ప్రభాతవార్తః గ్రామాల్లో స్మశానాల్లో గుంతలు తీసే కార్మికుల సమస్యలను ప్రభుత్వం తక్షణమే పరిష్కరించాలని కెవిపిఎస్ జిల్లా నాయకులు రాజు డిమాండ్ చేశారు. శనివారం స్థానిక మండల పరిషత్‌కార్యాలయం ఎదుట నిరసన కార్యక్రమం చేపట్టి పాములపాడు పంచాయితీ కార్యదర్శి నాగశేషులుకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం నుంచి కార్మికులకు ఎటువంటి గుర్తింపు లేదని అవేదన వ్యక్తం చేశారు. గ్రామాల్లో దహన సంస్కారాలను తామే చేసినా ఎటువంటి ఉపాధి లేదని తెలిపారు. ప్రభుత్వం గుర్తింపు కార్డులు మంజూరు చేయాలని కోరారు. కార్మికుల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లాలని సూచించారు. అంతేకాకుండా ప్రభుత్వం తమకు కార్పొరేషన్ ఏర్పాటు చేసి నిధులు మంజూరు చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈకార్యక్రమంలో నాయకులు నాగన్న, వెంకటేశ్వర్లు, ఈశ్వరయ్య, ఆవులయ్య, నాగస్వామి తదితరులు పాల్గొన్నారు.

నిత్యన్నదాన ప్రసాద వితరణకు దాతలు విరాళం

శ్రీశైలంప్రాజెక్టు,నవంబర్16,ప్రభాతవార్త

శ్రీశైలం మహాపుణ్యక్షేత్రంలో దేవస్థానం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న నిత్యఅన్నదాన వితరణ పథకంనకు శనివారంనాడు ఒంగోలు వాస్తవ్యులు మిననుమనూరి శేఖర్ దంపతులు రూ.1,00,050/-ల విరాళమును పర్యవేక్షకులు టి.హిమబిందుకు అందజేసారు.అదే విధంగా హైదరబాద్ వాస్తవ్యులు సూర్యదేవి అనుదాత రూ.1,00,003/-ల విరాళంను పర్యవేకులకు అందజేయడం జరిగింది.విరాళం అందజేసిన ఇరువురు దాతలకు దేవస్థానం తరుపున తగు రశీదు,ప్రసాదాలు,శేషవస్త్రం అందజేసి ఘనంగా సత్కరించారు.

శ్రీ చౌడేశ్వరిదేవి ఆలయానికి రూ.18.27లక్షల ఆదాయం

బనగానపల్లెరూరల్, నవంబర్16, ప్రభాతవార్త: బనగానపల్లె మండలంలోని నందవరం గ్రామంలో వెలసిన శ్రీ చౌడేశ్వరిదేవి ఆలయంలో హుండీ లెక్కింపు కార్యక్రమాన్ని ఆలయాల తనిఖీ అధికారి పి.హరిచంద్రారెడ్డి సమక్షంలో నిర్వహించినట్లు ఆలయ అసిస్టెంట్ కమిషనర్ మరియు ఆలయ కార్యనిర్వహణాధికారి జి.కామేశ్వరమ్మ శనివారం తెలిపారు. ఈ సందర్భంగా కామేశ్వరమ్మ మాట్లాడుతూ హుండీ లెక్కింపు ద్వారా రూ.18,27,724ల ఆదాయం చేకూరినట్లు ఆమె తెలిపారు. ఈ హుండీ ఆదాయం ఆగస్టు 7వ తేది నుండి నవంబర్ 16వ తేది వరకు దాదాపు మూడు నెలల పది రోజులకు వచ్చినట్లు ఆమె తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు, నందవరం గ్రామీణ బ్యాంకు ఫీల్డ్ ఆఫీసర్ ఎస్.బాబు, ఆళ్లగడ్డ సేవా సమితి సభ్యులు పాల్గొన్నారు.

శ్రీబాగ్ ఒప్పందం ప్రకారం రాయలసీమలో రాజధాని ఏర్పాటు చేయాలి

కర్నూలు విద్య, నవంబర్ 16, ప్రభాతవార్తః

శ్రీబాగ్ ఒప్పందం ప్రకారం రాయలసీమలో రాజధాని లేదా హైకోర్టు ఏర్పాటు చేయాలని 1937 నవంబర్ 16న రాయలసీమ ఆంధ్ర పెద్దలకు మధ్య శ్రీబాగ్ ఒప్పందం జరిగిందని రాయలసీమ ఉద్యమ యువ నాయకులు, రాయలసీమ విద్యార్థి సమైఖ్య వ్యవస్థాపక అధ్యక్షుడు సీమ కృష్ణ రాధోడ్, బిజిఎస్ జిల్లా అధ్యక్షుడు జయరాం నాయక్‌లు పేర్కొన్నారు. నగరంలోని ఆశోక్‌నగర్ సర్కిల్‌లో శనివారం శ్రీబాగ్ ఒప్పందం హక్కుల దినోత్సవం సందర్భంగా నిరుద్యోగులతో రాయలసీమ ఉద్యమకారులు కేక్ కట్ చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ కృష్ణ తుంగభద్ర నదుల్లో రాయలసీమకు నీళ్ళ వాట ఇవ్వాలని ఆంధ్రకు సరిసమానంగా అసెంబ్లీ స్థానాలు పెంచాలని విశ్వవిద్యాలయాలు ఏర్పాటు చేయాలని శ్రీబాగ్ ఒప్పదంలో ఉందని అయితే ఇప్పటి వరకు ఆ ఒప్పందాన్ని తుంగలో తొక్కారని తెలియజేశారు. ఇప్పటికైనా కూటమి ప్రభుత్వం రాయలసీమకు న్యాయం చేయాలని, హెచ్‌ఆర్సీ మరియు లోకాయుక్త కార్యాలయాలను కర్నూలు నుండి తరలించడం మానుకోవాలని తెలిపారు. రాయలసీమను విస్మరిస్తే ఏ పార్టీకైనా ప్రజలు సమాధి కడతారని హెచ్చరించారు. కార్యక్రమంలో చంద్ర నాయక్, బజారి, నిరుద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

మోడల్ స్కూల్ విద్యార్థులకు స్క్రీనింగ్

బనగానపల్లెరూరల్, నవంబర్16, ప్రభాతవార్త: బనగానపల్లె మండలంలోని టంగుటూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో గల బనగాపల్లె సచివాలయం-5 పరిధిలో గల రవ్వలకొండ సమీపంలో గల ఏపీ మోడల్ స్కూల్ నందు విద్యార్థులకు స్క్రీనింగ్ నిర్వహించినట్లు మెడికల్ ఆఫీసర్ డాక్టర్ శివశంకరుడు, ఎంపీహెచ్‌ఈవో నల్లగట్ల వెంకటేశ్వర్లు వారు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పిల్లలు పౌష్టికాహారం లోపం, రక్తహీనత మరియు పౌష్టికాహార సమస్యలు లేకుండా ప్రతిఒక్కరు ఆరోగ్యం పట్ల జాగ్రత్తలు తీసుకోవాలని వారు సూచించారు. అలాగే జ్వరం, దగ్గు, ఆకలి లేకపోవడం, బరువు తగ్గడం, ఎదుగుదల లేకపోవడం మొదలగు సమస్యలు ఉంటే డాక్టర్‌ను సంప్రదించి తగు సూచనలు, సలహాలు తీసుకోవాలని వారు కోరారు. ఈ రోజు నుండి నెల రోజులు అన్ని అంగన్‌వాడీ కేంద్రాల్లో, ప్రైమరీ స్కూళ్లల్లో విద్యార్థులకు, పుట్టిన పిల్లల నుండి 18 సంవత్సరాల వరకు అందరికి స్క్రీనింగ్ చేయడం జరుగుతుందని కావునా అందరు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ శేఖర్, ఎంఎల్‌హెచ్‌పీ రమేష్, ఆరోగ్య కార్యకర్త గ్రేషమ్మ, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

గ్రంథాలయ ఉద్యమకారులకు ఘననివాళి

బనగానపల్లెరూరల్, నవంబర్16, ప్రభాతవార్త:

బనగానపల్లె శాఖ గ్రంథాలయం నందు 57వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలను పురస్కరించుకుని శనివారం గ్రంథాలయాధికారి జలాల్ బషీర్ అహమ్మద్ ఆధ్వర్యంలో గ్రంథాలయ ఉద్యమకారుల చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విశ్రాంత గ్రంథపాలకులు పి.నరసింహారెడ్డి, పి.రాఘవరెడ్డి, ఎం.వెంకటేశ్వర్లు మరియు పి.మహబూబ్ ఖాన్‌లు హాజరయ్యారు. వీరందరి సమక్షంలో గ్రంథాలయ ఉద్యమకారుల చిత్రపటాలకు పూలమాలలువేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా పి.నరసింహారెడ్డి మాట్లాడుతూ మహానుభావులు గాడిచెర్ల హరిసర్వోత్తమరావు మన నంద్యాల మొట్టమొదటి ఎమ్మెలే్యగా గెలుపొందారని వారు వయోజన విద్యను వారి కాలంలో ప్రారంభించారన్నారు. అలాగే ఆయన గ్రంథాలయాలకు ఎనలేని సేవలు అందించారని ఆయన గుర్తు చేశారు. ఈ మేరకు కోవెలకుంట్ల శాఖ గ్రంథాలయంలో ఆయన విగ్రహాన్ని ఏర్పాటు చేశారని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ పాఠకులు యాగంటయ్య, సుబ్రహ్మణ్యం, జి.శివరామిరెడ్డి, ప్రియదర్శిని స్కూల్ విదా్యర్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

అమ్మవారిశాలలో ఘనంగా కార్తీక పౌర్ణమి వేడుకలు

– భక్తులతో అమ్మవారిశాలలో కార్తీక శోభ

గడివేముల, నవంబర్16, ప్రభాతవార్త; మండలకేంద్రమైన గడివేములలోని అమ్మవారిశాలలో శుక్రవారంనాడు కార్తీక పౌర్ణమిని పురస్కరించుకుని ఆర్యవైశ్య సోదరీమణులు దీపాలను వెలిగించారు. శ్రీమత్ వాసవీ కన్యకా పరమేశ్వరి అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం ఆలయ ఆవరణలోని తులసి చెట్టు వద్ద కార్తీక దీపోత్సవం కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు మధుసూదన్‌గుప్తా , ఆర్యవైశ్య సంఘం సభ్యులు, సోదరుల ఆధ్వర్యంలో ఆలయ అర్చకులు వసంతలక్ష్మి, మంత్రోచ్చరణల నడుమ కార్తీక పౌర్ణమి కార్తీక దీపోత్సవం వేడుకలు ఘనంగా జరిగాయి. ఆలయఅర్చకులు వసంతలక్ష్మి మాట్లాడుతూ ముఖ్యంగా దీపారాధన చేయడం శ్రేష్టమని, దీన్ని అమ్మవారికి నైవేద్యంగా పెట్టడం వల్ల సర్వపాపాలు తొలగిపోయి మోక్షప్రాప్తి కలుగుతుందని విశ్వాసం అని చెప్పారు. కార్తీక పౌర్ణమి రోజున హరుడు త్రిపురాసురుడిని సంహరించినట్లు పురాణాలు చెబుతున్నాయన్నారు. దీనికి గుర్తుగా తులసిచెట్టు వద్ద మహిళలు ఒత్తులను నేతితో వెలిగిస్తారన్నారు. అలాగే పార్వతీదేవి అంశపువై, పరమేశ్వరుడికి పత్ని అయిన శ్రీ వాసవీ కన్యకా పరమేశ్వరి అమ్మవారిశాలలో ఆ పరమశివుడిని ప్రత్యేకంగా పుష్పాలు, గంధం, కుంకుమ, బిల్వ పత్రాలతో అలంకరించారు. శివుని చుట్టూ సుందరంగా రంగవల్లులను వేసి చుట్టూ దీపాలను వెలిగించి ప్రత్యేకంగా పూజలు నిర్వహించారు. పౌర్ణమి వెన్నెలలో సహస్ర పారాయణం చేశారు.ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు బొంతల మధుసూదన్‌గుప్తా, ఉపాధ్యక్షులు ఈపూరి రాఘవేంద్ర, ప్రధాన కార్యదర్శి రాచమడుగు రామ్‌సాయి, సహాయ కార్యదర్శి గ్రంధి తరుణ్‌కుమార్, కోశాధికారి రేవూరి మల్లికార్జున, కమిటీ మెంబర్లు నరహరి మల్లికార్జున, ఈపూరి మహేష్‌బాబు, రేవూరి షణ్ముఖసాయి, చాటకొండ సుమన్, పాలూరు లక్ష్మినారాయణ, దొంతు హరినాథ్‌బాబు, కొండా సాయికుమార్, భీమిశెట్టి మల్లికార్జున, ఆర్యవైశ్య సోదర, సోదరీమణులు పాల్గొన్నారు.

తవ్వకాలు జరపకూడదని ఉత్తర్వులు జారీ చేయడం అభినందనీయం

దేవనకొండ నవంబరు 16 ప్రభాతవార్త

మండల పరిధిలోని కప్పట్రాళ్ల రిజర్వ్ ఫారెస్టు యురేనియం తవ్వకాలు జరుపకూడదని రాష్ట్ర ప్రభుత్వం జారీ చేసిన ఉత్తర్వులు అభినందనీయమని టీడీపీ మండల కన్వీనర్ విజయ్ భాస్కర్‌గౌడ్ అన్నారు.శనివారం స్థానిక టీడీపీ కార్యాలయంలో టీడీపీ నాయకుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రిజర్వ్ ఫారెస్టు లో ఎటువంటి తవ్వకాలు జరగవని ప్రజలు ఆందొళన చెందాల్సిన అవసరం లేదన్నారు.అలూరు ఎమ్మెల్యే విరుపాక్షి ,కర్నూలు మాజీ ఎమ్మెలే్య ఎస్వీ మోహన్‌రెడ్డి యురేనియం తవ్వకాలపై అసత్య ఆరోపణలు చేస్తూ కూటమి ప్రభుత్వంపై బురదజల్లే కార్యక్రమం జరుగుతుందని, ఇప్పటికైనా నిజాలు తెలుసుకొని మాట్లాడాలని పేర్కొన్నారు,యురేనియం తవ్వకాలు జరపకూడదని ఉత్తర్వులు జారీ చేయడంతో ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడుకి, ఉపముఖ్యమంత్రి పవన్‌కళ్యాణ్‌కి ఈలాగే పార్టీ జిల్లా అధ్యక్షుడు తిక్కారెడ్డి,పత్తికొండ శాసనసభ్యులు శ్యామ్ కుమార్‌కి,కోడుమూరు ఎమ్మెల్యే దస్తగిరికి,ఇన్‌చార్జి విష్ణువర్ధన్‌రెడ్డి,అలూరు నియోజకవర్గ ఇన్‌చార్జి వీరభద్రగౌడ్‌కి కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు బత్తిన ఉచ్చిరప్ప,బడిగింజల రంగన్న,కప్పట్రాళ్ల మల్లికార్జున,రామరావునాయుడు,మల్లికార్జునగౌడ్,మల్లెపల్లి రంగడు, వెంకటస్వామి గౌడ్,మలకన్న,మల్లయ్య,ఆకుల వీరేష్,రాజశేఖర్‌గౌడ్,పురుషోత్తంగౌడ్,గిడ్డయ్యగౌడ్,వీరేష్ తదితరులు పాల్గొన్నారు.

గ్రంథాలయ ఉద్యమకారులకు ఘన నివాళి..

– గ్రంథాలయాల ఏర్పాటుకు పోరాడిన మహనీయుల సేవలు మరువలేనివి

– ఎంపీడీఓ వాసుదేవగుప్త

గడివేముల, నవంబర్16, ప్రభాతవార్త; గడివేముల శాఖ గ్రంథాలయంలో 57వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాల్లో భాగంగా శనివారం గ్రంథాలయ ఉద్యమకారులకు నివాళులు అర్పించారు. గ్రంథాలయ అధికారి వి.వెంకటేశ్వర్‌రెడ్డి ఆధ్వర్యంలో ఎంపీడీఓ వాసుదేవగుప్త ముఖ్య అతిథిగా పాల్గొని గ్రంథాలయ ఉద్యమకారులు ఎస్.ఆర్.రంగనాథన్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఎంపీడీఓ మాట్లాడుతూ సమాజాభివృద్ధిలో గ్రంథాలయాల పాత్ర కీలకమన్నారు. గ్రంథాలయాల ద్వారా ప్రజలు విజ్ఞానాన్ని పెంపొందించుకోవచ్చన్నారు. గ్రంథాలయాల అవసరాన్ని ఆనాడే గుర్తించిన ఎస్.ఆర్.రంగనాథన్, పాతూరి నాగభూషణం, అయ్యంకి వెంకటరమణయ్య, గాడిచర్ల హరిసర్వోత్తమరావు గ్రంథాలయాలకు చేసిన సేవలను కొనియాడారు. ఈ సందర్భంగా గ్రంథాలయ అధికారి మాట్లాడుతూ గ్రంథాలయాల ద్వారా ప్రజలు విజ్ఞానాన్ని పెంపొందించుకోవచ్చన్నారు. అలాగే ప్రతి విద్యార్థినీ, విద్యార్థులు పాఠ్య పుస్తకాలు చదవడం ద్వారా మరింత విజ్ఞానాన్ని అలవడుతుందన్నారు. అనంతరం ఎంపీడీఓ వాసుదేవగుప్తను సన్మానించారు. ఈ కార్యక్రమంలో గడివేముల హైస్కూల్ ఉపాధ్యాయులు వెంకటేశ్వర్లు, గ్రంథాలయ పాఠకులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

బాధితా కుట్టుంబాన్ని పరామర్శించిన టీడీపీ నాయకులు

కౌతాళంరూరల్, నవంబర్16, ప్రభాతవార్త; మండలంలోని మల్లన్నహట్టి గ్రామంలో మాజీ సర్పంచ్ సోదరుడి కోడలు మృతి చెందారు. విషయం తెలుసుకున్న మంత్రాలయం టీడీపీ సీనియర్ నాయకులు చూడి సురేష్‌నాయుడు శనివారం గ్రామానికి చేరుకున్నారు. బాధితా కుటుంబాన్ని పరామర్శించారు. గత కొద్ది రోజుల నుంచి అనారోగ్యంతో బాధపడుతూ ఆస్పత్రిలో ఆమె మృతి చెందారని కుటుంబ సభ్యులు తెలిపారు. ఆమె మృతదేహంపై పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. బాధితా కుటుంబాన్ని పరామర్శించారు. ధైర్యంగా ఉండాలన్నారు. నివాళులు అర్పించిన వారిలో నాయకులు తిక్కయ్య, మాధవరెడ్డి, లక్ష్మయ్య, ఈరేష్, సురేష్, రామచంద్ర, హనుమంతు, టీడీపీ యువత ఉన్నారు.

ప్రభుత్వ పథకాలను ప్రజలలోకి తీసుకెళ్లాలి

గోనెగండ్ల నవంబరు 16 ప్రభాతవార్త :

రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న పలు సంక్షేమ పథకాలను ప్రజలలోకి విస్తృతంగా తీసుకెళ్లాలని ఐటీ మంత్రి నారాలోకేష్ సూచించినట్లు కురువ కురుబ వెల్ఫేర్ డెవలప్మెంట్ కార్పోరేషన్ రాష్ట్ర డైరెక్టర్ రామకృష్ణ తెలిపారు.శనివారం విజయవాడ నందు మంత్రి నారాలోకేషన్‌ను కలిశారు.తనకు కురువ కురుబ వెల్ఫేర్ డెవలప్మెంట్ కార్పోరేషన్ రాష్ట్ర డైరెక్టర్‌గా అవకాశం కల్పించినందుకు లోకేష్‌కు కృతజ్ఞతలు తెలిపారు.పార్టీ అభివృద్ధికి కురువల అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని రామకృష్ణ అన్నారు.

సెల్ ఫోన్ మోజులో ధ్యాస లేకుండా ..

– సాంబర్‌లో పడి బాలుడు దుర్మరణం

గోనెగండ్ల నవంబరు 16 ప్రభాతవార్త : నేడు మూడేళ్ల బాలుడి నుంచి ఆరవైఎళ్ల వృద్ధుల వరకు సెల్ ఫోన్ పట్ల మోజు పెరిగి పోయింది.తమ చుట్టు ఎమి జరుగుతున్నది,మనం ఎక్కడ ఉన్నాము అనే ధ్యాస కూడా లేకుండా పోతుంది.ఒక్క మాటలో చెప్పలంటే సెల్‌ఫోన్‌కు బానిసలం అయ్యామని చెప్పవచ్చు.ఇందుకు ఉదాహరనే గోనెగండ్ల మండలంలోని వేముగోడు గ్రామంలో జరిగిన సంఘటన వివరాలు ఇలా ఉన్నాయి.గద్వాల జిల్లా వడ్డేపల్లి మండలం పైపాడు గ్రామానికి చెందిన మంగళి వీరేష్ కుటుంబం గత కోనేళ్ల క్రితం జీవనోపాధి కోసం కర్నూలు జిల్లా గోనెగండ్ల మండలం వేముగోడు గ్రామంకు వచ్చారు.ఇక్కడే వారు స్థిరపడ్డారు.వీరేష్‌కు భార్య లక్ష్మిదేవి,ఒక కుమారుడు,ఇద్దరు కుతూళ్లు ఉన్నారు.వేముగోడు గ్రామంలో బార్‌బర్ షాప్ పెట్టుకొని జీవనం సాగిస్తున్నాడు.అయితే గురువారం గ్రామంలోని తమ బందువుల ఇంట్లో శుభకార్యం జరుగుతున్నది.ఇందుకు గాను వీరేష్ తన భార్య పిల్లలతో కలసి శుభకార్యంకు వెళ్లారు.శుభకార్యం జరిగే ఇంటి పక్కన గుడిసెలో వంటలు చేసి అక్కడే నిలువ ఉంచి పెద్దలు అక్కడి నుంచి శుభకార్యం జరిగే ఇంటికి వచ్చారు.అయితే ఇది ఏమీ గమనించని వీరేష్ కుమారుడు జగదీష్(5) తన తండ్రి సెల్ ఫోన్ తీసుకొని అందులో గేమ్ అడుకుంటు వంటలు వండిన గుడిసెలోకి వెళ్లాడు.అక్కడ అప్పుడే వంట వండి దించిన వేడి వేడి సాంబర్ గిన్నె పై కుర్చున్నాడు.పిల్లవాడి బరువుకు సాంబర్‌గిన్నె పై ఉన్న మూత జరిగి పోయింది.దీంతో జగదీష్ వేడి వేడి సాంబర్‌లో పడ్డాడు.వేడికి తళాలేక పిల్లవాడు కేకలు వేయడంతో అక్కడికి పిల్లవాడి తల్లిదండ్రులు బందువులు చేరుకున్నారు.నడుము బాగం నుంచి కిందకు బాగా కాలింది.దీన్ని గమనించి బాలుని కుటుంబసభ్యులు స్థానికంగా వైద్యచికిత్స చేశారు.అయితే పిల్లవాడికి భాద మరింత పెరిగింది.శరీరం మరింత వేడికి కుళ దం మొదలు పెట్టడంతో శుక్రవారం కర్నూలు ప్రభుత్వ ఆసుపత్రికి తలించారు.అక్కడ చికిత్స పొందుతూ బాలుడు జగదీష్ మృతి చెందాడు.ఉన్న ఒక్కగాను ఒక్క కుమారుడు దుర్మరణం పొందడంతో ఆ కుటుంబసభ్యులు రోధనలు కలిసివేశాయి

ఘనంగా జాతీయ పాత్రికేయ దినోత్సవ వేడుకలు

శ్రీశైలంప్రాజెక్టు,నవంబర్16,ప్రభాతవార్త

జాతీయ పాత్రికేయ దినోత్సవ వేడుకలు నవంబర్ 16 ను పురస్కరించుకోని శనివారంనాడు శ్రీశైలంప్రాజెక్టు కాలనీ సుండిపెంట ప్రభుత్వ జూనియర్ కాలేజిలో పాత్రికేయ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది.ఈ వేడుకలకు టియుసి ఉమ్మడి జిల్లా ఆధ్యక్షులు వై.అశీర్వాదం ఆధ క్ష్యత వహించారు.ముఖ్య అతిథులుగా ఎస్.సి వేల్ఫర్ అసోషియేషన్ ప్రదాన కార్యదర్శి వి.లక్ష్మయ్య,జూనియర్ కాలేజి ఇన్‌చార్జ్ ప్రిన్సిపాల్ సూర్యనారాయణా,జలవనరులశాఖ అసిస్టేంట్ టేక్నికల్ ఆఫీసర్ యం.డేవిడ్‌లు పాల్గొన్నారు.తదుపరి పాత్రికేయ వృత్తిలో పనిచేసి ఎంతో మంది అసువులుబాసిన విలేఖర్ల ఆత్మకు శాంతి చేకూరలని రెండు నిమిషాల పాటు మౌనం పాటించడం జరిగింది.తదుపరి జాతీయ పాత్రికేయ దినోత్సవంను పురస్కరించుకోని శ్రీశైల మండలంలో ఉన్న సీనియర్ పాత్రికేయులు డి.అచ్చయ్య వార్త విలేఖరి,జె.సి.హెచ్.వెంకటేశ్వర్లు ఈనాడు విలేఖరి,వి.శ్రీనివాసులు మహాన్యూస్ విలేఖరి,ఎస్.కె.భాషా ఆంధ్రప్రభ విలేఖరి,పి.ప్రసాద్ ఈనాడు విలేఖరి,ఆర్.విజయ్ సూర్య విలేఖరిలను శాలువాలతో ఘనంగా సత్కరించారు.ఈ సందర్భంగా పలువురు వ్యక్తలు మాట్లడుతూ సమాజంలో పాత్రికేయుల సేవలు ఎంతో కీలకమైనవని,ప్రజలకు,ప్రభుత్వానికి మధ్య వారదులుగా ఉండి పనిచేయడం జరుగుతుందని అన్నారు.సాంకేతికమైన వ్యవస్థ అబివృద్ధి చెందని రోజుల్లో పత్రికలు ప్రజలకు సమాచారం వేగం అందించడం జరిగిందని వ్యాక్యనించారు.బారత రాజ్యంగంలోనే నాల్గవ వ్యవస్థగా పాత్రికేయ రంగం లిఖించబడినదని,వ్యవస్థలోనే సమస్యలను,లోపాలను ఎప్పటికప్పుడు ప్రజల ముందు ఉంచి తెలియపరడం జరుగుతుందన్నారు.ఇంకా సమాజంలో విలువలతో కూడిన పత్రిక వ్యవస్థను కొనసాగించాలని వారు కొరారు.అదే విదంగా జాతీయ పాత్రికేయ దినోత్సవం సందర్భంగా జూనియర్ కాలేజి విధ్యార్దినిలు కూడా మాట్లడారు.ఈ కార్యక్రమంలో జూనియర్ కాలేజి ఎన్.ఎస్.ఎస్.కొఆర్డినేటర్ అబూబాకర్,ఆద్యాపకులు జి.ప్రకాశ్‌రావు,విద్యార్దిని,విధా ్యర్థులు పాల్గొన్నారు.

ఘనంగా పెద్ద గౌరమ్మ పండుగ

– మహిళలతో కిటకిటలాడిన ఆలయాలు

– భక్తిశ్రద్ధలతో గౌరిమాతకు విశేష పూజలు

హోళగుంద, నవంబర్16, ప్రభాతవార్త: మండల కేంద్రంలో శనివారం పెద్ద గౌరమ్మ పండుగ అంగరంగ వైభవంగా, అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ప్రధానంగా ఈ పండుగను మహిళలు ప్రాధాన్యతను సంతరించుకోవడంతో మహిళల మెట్టి నుండి పుట్టింటికి పిలిపించుకుని పిల్ల పాపలతో సంతోషంగా ఈ పండుగను జరుపుకుంటారు. ఉదయం నుండి మహిళలు వివిధ ఆలయాల్లో కొలువైన అమ్మవారికి ఆకుపూజ, కుంకుమార్చన, అమ్మవారిని పూలమాలతో అలంకరిస్తారు. పిల్ల పాపలతో కలిసి ఆలయాలకు వెళ్లి గౌరిమాతకు నోములు, పిండి వంటకాలు నైవేద్యంగా సమర్పించి తమ మొక్కుబడులను చెల్లించుకుంటారు. సాయంత్రం మహిళలు, చిన్నారులు కలిసికట్టుగా కలశలు, చక్కెర హారతులు చేతపట్టుకుని గౌరమ్మకు హారతిగా సమర్పిస్తారు. ఈ పండుగ సందర్భంగా ఆలయాలు మహిళలతో కిటకిటలాడాయి. మండలంలోని పూలు, చక్కెర హారతుల కొనుగోలు కోసం అంగాళ్ల వద్ద భారీగా ప్రజలు బారులు తీరారు. అలాగే ఈ పండుగలో యువకులు ఉల్లాసంగా, ఉత్సాహంగా ఆలయాల వద్ద టపాసులు కాల్చి సంబరాలు జరుపుకుంటారు. రాత్రి అమ్మవారి విగ్రహ మూర్తిని చిన్నారులు, పెద్దలు కలిసికట్టుగా టపాసులు కాలుస్తూ మేళతాళాలతో భజనలతో వెళ్లి నిమజ్జనం చేస్తారు. అదే విధంగా సులువాయి, ఎల్లార్తి, వందవాగిలి, గెజ్జహెళ్లి, హెబ్బటం, కోగిలతోట, చిన్నహ్యాటా, పెద్దహ్యాటా గ్రామాల్లో ఈ పండుగను అంగరంగ వైభవంగా జరుపుకున్నారు.

ర

అనాథలకు అభాగ్యులకు బాసటగా బీసీ రాజారెడ్డి

- తన సొంత నిధులతో అనాథల ఆకలి తీరుస్తున్న బీసీ రాజారెడ్డి
- ఇప్పటికి మూడు విడతల్లో రూ.9లక్షలు విలువ చేసే ఆహార ధాన్యాల సరఫరా

బనగానపల్లెరూరల్, నవంబర్16, ప్రభాతవార్త: అనాథలు, అభాగ్యుల ఆకలి కేకలు చూసి చలించిపోయిన ఉమ్మడి కర్నూలు జిల్లా మాజీ టెలికాం అడ్వయిజరీ మెంబర్, బనగానపల్లె గ్రామ పంచాయతీ మాజీ సర్పంచ్ బీసీ రాజారెడ్డి వారికి బాసటగా నిలిచారు. ఈ మేరకు తమ సొంత నిధులు రూ.3లక్షలు వెచ్చించి నాలుగు నెలలకు సరిపడా నంద్యాల సోనమసూరి సన్న బియ్యం(పాతవి) 100ప్యాకెట్లు అందజేసి తన ఉదారతను చాటుకున్నారు. తెలంగాణ రాష్ట్రంలోని యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్‌లోని అమ్మ నాన్న అనాథల పుణ్యక్షేత్రం గురించి కొన్ని సామాజిక మాధ్యమాల ద్వారా తెలుసుకున్న బీసీ రాజారెడ్డి ఆ ఆశ్రమాన్ని తానే స్వయంగా సందర్శించారు. అక్కడ ఉన్న అనాథల, అభాగ్యుల కష్టాలు, బాధలు తెలుసుకుని చలించిపోయారు. అలాగే వారితో కలిసి స్వయంగా భోజనం చేశారు. ఆశ్రమంలో వివిధ ప్రాంతాలకు చెందిన 480 మంది దాకా అనాథలు, అభాగ్యులు ఉన్నారు. వారు అక్కడ ఉండేందుకు వసతి ఉన్నా తినేందుకు సరైన ఆహార ధాన్యాలులేవని ఆశ్రమ నిర్వాహకులు గట్టు శంకర్ బీసీ రాజారెడ్డి దృష్టికి తీసుకువచ్చారు. తమ వంతుగా ఏదైనా సాయం చేయాలని గట్టు శంకర్ కోరిన వెంటనే స్పందించిన బీసీ రాజారెడ్డి రూ.3లక్షలు తన సొంత నిధులను వెచ్చించి నాలుగు నెలలకు సరిపడా ఆహార ధాన్యాలను అక్కడికి పంపి తన దానగుణాన్ని చాటుకున్నారు. మతిస్థిమితం సరిగాలేక, మానసిక పరిస్థితి బాగోలేక ఫుట్‌పాత్‌లు, రోడ్ల వెంట, రైల్వేస్టేషన్ల వెంట తిరుగుతున్న అనాథలు, అభాగ్యులను చేరదీసి వారి ఆకలి బాధలు తీరుస్తున్న నిర్వాహకులను బీసీ రాజారెడ్డి అభినందించారు. గతంలో 2023 సంవత్సరం డిసెంబర్ నెలలో హైదరాబాద్‌లోని మాతృదేవోభవ అనాథ ఆశ్రమానికి ఆరు నెలలకు సరిపడే 80పా ్యకెట్ల నందా ్యల సోనమసూరి సన్న బియ్యంతోపాటు 20ప్యాకెట్ల గోధుమ రవ్వ అనాథల కోసం వితరణ చేసి వారి ఆకలి కేకలు తీర్చారు. ప్రస్తుతం బీసీ రాజారెడ్డి రూ.3లక్షలు విలువచేసే ఒక్కొక్కటి 50కేజీలు ఉండే నంద్యాల సోనమసూరి సన్నబియ్యం 100ప్యాకెట్లు లారీ ద్వారా ఆశ్రమానికి పంపించారు. ఎంతో మంది అనాథలను అక్కున చేర్చుకుని వారి ఆలనాపాలన చూస్తున్న గట్టు శంకర్‌ను బీసీ రాజారెడ్డి ప్రతే ్యకంగా అభినందించారు. నా అనే వారు లేని అనాథలను, నిరాశ్రయులను అక్కున చేర్చుకుంటున్న ఆశ్రమాలకు నా వంతు చేసే భాగ ్యం కలగడం అదృష్టంగా భావిస్తున్నానని బీసీ రాజారెడ్డి పేర్కొన్నారు. ఇప్పటి వరకు మూడు విడతల్లో దాదాపు రూ.9లక్షలు విలువ చేసే ఆహార ధాన్యాలను అనాథశరణాయాలకు పంపి బీసీ రాజారెడ్డి అనాథలపాలిట ఆపద్బాంధవుడిగా నిలిఆచరు. ఈ కార ్యక్రమంలో తెలుగుదేశం పార్టీ అధికార ప్రతినిధి కాట్రెడ్డి మల్లికార్జునరెడ్డి, టీడీపీ నాయకులు భూషన్న, బాలనాయుడు, మంగంపేట శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

మన కోవెలకుంట్లను మనమే శుభ్రంగా ఉంచుకుందాం

కోవెలకుంట్ల, నవంబరు 16,ప్రభాతవార్త

మన ఇంటిని ఏలా మనమ శుభ్రంగా పవిత్రంగా ఉంచుకుంటామో మన ఊరు మనమే శుభ్రంగా ఉంచుకుందాంరందనీ ఈఓపిఆర్డి ప్రకాశ్‌నాయుడు పిలుపు నివ్వడము పట్టణంలో వందలాది మంది కదలివచ్చారు. శనివారము గ్రామ పంచాయితీలో ఈఓ ప్రకావ్‌నాయుడు పిలుపుతో స్వచ్ఛ కోవెలకుంట్ల, -మన కోవెలకుంట్ల అనే కార్యక్రమం నిర్వహించారు. ఇందులో యంపిడిఓ వరప్రసాదరావు, యస్ఐ మల్లికార్జునరెడ్డి,గ్రామానికి చెందిన పంచాయతీసిబ్బంది, సచివాయల సిబ్బంది స్వచ్ఛంద సంస్థల నాయకులు, ప్రజా సంఘాలు, తెలుగు దేశం నాయకులు పెనుగొండ రాజశేఖరు, వాసగిరి నాగేంద్ర, కుళాయి, మురళీ, మూర్తి,పొట్టిపాడు సుబ్బారెడ్డి, గడ్డంఅమరనాదరెడ్డి, కేశాల్, డాబా మోహన్‌రెడ్డి టైలర్ల సంఘం నాయకులు మహ్మద్‌వుశేని, సచివాలయ సిబ్బంది సురేష్, గ్రామ పంచాయిత ఈసిబ్బంది విజయ్‌రెడ్డి, తదితరుల పాల్గొన్నారు,మొదటి ఈఓ ప్రకాశ్‌నాయుడు నేతృత్వంలో పంచాయిత కార్యాలయం లో సమావేషము ఏర్పాటు చేసి అనంతరము పార్కును శుభ్రంగా చేశారు అటు తర్వాత పంచాయతీ కార్యాలయం నుండి గాంధీ సెంటరు వరకు వీదులను శుభ్రము చేశారు.

పిల్లల ఆరోగ్యం పట్ల జాగ్రత్తలు తీసుకోవాలి

మిడుతూరు, నవంబర్16, ప్రభాతవార్త; పిల్లల ఆరోగ్యం పట్ల తల్లిదండ్రులు జాగ్రత్తలు తప్పనిసరిగా తీసుకోవాలని మిడుతూరు సామాజిక ఆరోగ్య కేంద్రం మెడికల్ ఆఫీసర్, వైద్యుడు కె.తిరుపతి అన్నారు. ఈ మేరకు శనివారం తల్లిపాల యొక్క ప్రాముఖ్యత- నవజాత శిశువుల్లో వచ్చే ప్రమాదకరమైన రోగాలపై అవగాహన సదస్సు నిర్వహించారు. చిన్న పిల్లలకు వేయించాల్సిన వ్యాక్సిన్‌లపైన అవగాహన కల్పించారు. మంచి పౌష్టికాహారం తీసుకోవాలని సూచించారు. పిల్లలకు జ్వరం, దగ్గు, జలుబు వచ్చినా వెంటనే ప్రభుత్వ ఆస్పత్రికి తీసుకొచ్చి చికిత్సలు చేయించాలన్నారు. ఈ కార్యక్రమంలో వైద్యులు శారద, మురుజావలి, రామతులసి, సూర్యం, సువేదా తదితరులు పాల్గొన్నారు.

శ్రీపతిరావుపేటలో పాముకాటుకు గురైన విద్యార్థిని పరామార్శ

వార్త కథనాన్నికి స్పందన

: విద్యార్థులపై ఉపాధ్యాయులు నిర్లక్ష్య ం చేస్తే సహించేదిలేదు : ఐసా జిల్లా కార్యదర్శి నాగార్జున

ఆత్మకూరు,నవంబర్16,ప్రభాతవార్త: ఈనెల 14వతేదిన శ్రీపతిరావుపేట గ్రామంలో మండల పరిషత్ ఉన్నత పాఠశాలలో 6వతరగతి చదువుతున్న విద్యార్థినికి పాముకాటు ప్రమాదానికి గురైన విషయాన్ని జాతీయ వార్త తెలుగు దినపత్రికలో ప్రచురించిన విషయం తెలుసుకున్న ఆల్ ఇండియా స్టూడెంట్ అసోసియేషన్ ఐసా జిల్లా కార్యదర్శి నాగార్జున, నాయకులు విష్ణువర్ధన్‌రెడ్డిలు శనివారం విద్యార్థిని పాఠశాలలో పరామార్శించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులపై ఉపాధ్యాయులు నిర్లక్ష్య ం చేస్తే సహించేది లేదని అన్నారు. బాలుర, బాలికల పాఠశాలలో అన్ని మౌళిక సదుపాయాలు కల్పించి విద్యార్థులకు నాణ్యమైన విద్యాభోధన అందించే విదంగా ముందుకు రావాలని అన్నారు. పాముకాటుకు గురైన విద్యార్థికి విద్యార్థి సంఘాల నాయకులు అండగా ఉంటారని భరోసా కల్పించారు. ఏవైన విద్యార్థులకు ప్రమాదాలు జరిగితే వెంటనే నా దృష్టికి తీసుకరావాలని తెలిపారు. 9390079837 నెంబరుకు ఫోన్ చేస్తే విద్యార్థుల సమస్యలు పరిష్కరించేందుకు ముందుంటానన్ని వివరించారు.

గాడిచెర్ల సర్వోత్తమరావు జీవిత చరిత్రపై వక్తృత్వ పోటీలు

కోవెలకుంట్ల, నవంబరు 16,ప్రభాతవార్త

57వ గ్రందాలయ వారోత్సవాల సందర్భముగా గాడిచెరల సర్వోత్తమరావు జీవిత చరిత్రపై విద్యార్థి విద్యార్థులకు వక్తృత్వ పోటీలు నిర్వహించారు. ఈ నెల 14 నుండి జిల్లా వ్యాప్తంగా గ్రందాలయ వారోత్సవాలు నిర్వహిస్తున్నారు. అందులో బాగంగా కోవెలకుంట్ల, సంజామల శాఖాగ్రందాలయల అదికారి బాలతిమ్మారెడ్డి నేతృత్వంలో వారోత్సవాలు నిర్వహిస్తున్నారు. అందులో బాగంగా శనివారుము రెండు మండలాల్లోని శాఖ గ్రందాలయలంలో విద్యార్థి విద్యార్థులకు గాడిచెర్రల సర్వోత్తమరావు జీవితచరిత్రపై వక్తృ పోటీలు నిర్వహించారు.

గరం గరంగా గ్రామసభ..

మిడుతూరు, నవంబర్16, ప్రభాతవార్త; మండలంలోని చెరుకుచర్ల గ్రామంలో ఎన్ఆర్ఈజీఎస్ కింద సామాజిక తనిఖీలో భాగంగా ఏర్పాటు చేసిన గ్రామసభ గరం గరంగా కొనసాగింది. ముందుగా అధికారులు ఈ యేడాదికిగానూ జరిగిన 56 పనులు సంబంధించిన వివరాలు, వాటికి మంజూరైన 37 లక్షల గురించి వివరించారు. ఈ సందర్భంగా గ్రామ పరిధిలో ఎన్ఆర్ఈజీఎస్ కింద జరిగిన పనుల గురించి సంబంధిత అధికారులు వివరిస్తుండగా స్థానికుడైన మాణిక్యరాజు జోక్యం చేసుకుని పనుల్లో అవకతవకలు జరిగాయని ఫిర్యాదు చేశారు. దీంతో అధికారులు స్పందిస్తూ గ్రామంలో జరిగిన పనులన్నీ తాము తనిఖీ చేశామని, ఎక్కడ పనులు జరిగాయో లేదో గుర్తించామని, మేము పనుల గురించి వివరిస్తాము, ఆ పనులు అక్కడ జరిగాయా లేదా మీరు తెలియజేయండి అన్నారు. తర్వాత వాటికి సమాధానంగా పనులు చేయించుకున్న రైతులు సమాధానం ఇస్తానన్నారు. అయితే కొందరు తమ పొలాల్లో పళ్లతోటలు పెంచుకున్న ఆ పంటకు సంబంధించిన చెట్లు లేకపోవడంపై స్థానికులు అభ్యంతరం వ్యక్తం చేయడంతో వాటిని తాము కూడా గుర్తించామని అధికారులు బదులు ఇచ్చారు. ఏదేమైనా మీరు రాతపూర్వకంగా ఎన్ఆర్ఈజీఎస్ కింద జరిగిన పనులపై అభ్యంతరాలను అర్జీ రూపంలో తమకు అందజేయాలని అధికారులు సూచించారు. ఈ కార్యక్రమంలో డీఆర్‌పీ నాగప్రసాద్, ఎస్సార్ మొరోజ్, ఏపీఓ జయంతి, ఫీల్డ్ అసిస్టెంట్ షేక్ అమ్మద్ తదితరులు పాల్గొన్నారు.

18న పగిడ్యాలకు బిజెపి నాయకులు రాక

నందికొట్కూరు,నవంబర్ 16,ప్రభాతవార్త:

కార్తీక మాసం సంధర్భంగా మండల కేంద్రమైన పగిడ్యాలలో జరిగే ప్రత్యేకమైన కార్యక్రమాలకు బిజపి నేతలు హాజరు అవుతున్నట్లుగా బిజెపి కో-ఆర్డినేటర్ చల్లా దామోదర్‌రెడ్డి తెలిపారు. శనివారం పట్టణంలో పార్టీ కార్యాలయంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతు ఈ నెల 18న పగిడ్యాలకు బిజెపి నేతలు కొంపల్లి మాధవిలత, రాధా మనోహర్‌దాస్, రాధారాణి, బోరుగడ్డ అనిల్‌కుమార్ ఉమామహేశ్వర దేవాలయం ట్రస్ట్ బొగ్గుల శివారెడ్డి పిలుపు మేరకు నాయకులు వస్తున్నారని కావున బిజెపి నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొనాలని ఆయన తెలిపారు. ఈ సమావేశంలో గూడూరు రవికుమార్‌రెడ్డి, రామచంద్రుడు, ఆరుద్ర తదితరులు పాల్గొన్నారు.

విద్యా కమిటీ ఎన్నికలు జరపాలి : ఎస్ఎఫ్ఐ

కర్నూలు విద్య, నవంబర్ 16, ప్రభాతవార్తః నందవరం మండలంలోని కనకవీడు గ్రామ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో రాష్ట్రవ్యాప్తంగా ఆగష్టు 8వ తేదిన జరగాల్సిన విద్యాకమిటీ ఎన్నికలు రాజకీయ కారణాల వల్ల వాయిదా వేస్తు ఉన్నతాధికారు జాప్యం చేస్తున్నారని ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షు కార్యదర్శులు రంగప్ప, అబ్దుల్లా అన్నారు. ఈసందర్భంగా వారు జిల్లా విద్యాశాఖాధికారి శామ్యూల్ పాల్‌కు వినతిపత్రం అందజేశారు.పాఠశాలల అభివృద్ధి కోసం విద్యార్థుల తల్లిదం డ్రులతో కమిటీలు వేసి సమస్యలు లేని పాఠశాలను తీర్చిదిద్దేవిధంగా రాష్ట్ర ప్రభుత్వాలు విద్యాకమిటీ ఎన్నికలు జరుపుతుంటే కనకవీడు గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మాత్రం దానికి భిన్నంగా రాజకీయంగా ఎన్నికలు జరుగుతున్నాయన్నారు. ఆగష్టు 8న పూర్తికావాల్సిన ఎన్నికలు దశలవారిగా రెండు పర్యాయాలు వాయిదా వేస్తు నేటి వరకు ఎన్నికలు నిర్వహించలేదన్నారు. ఇప్పటికైనా ఆ పాఠశాలలో ఎన్నికలు నిర్వహించి ఎన్నికైన చైర్మన్ ద్వారా పాఠశాలలో సమస్యలు పరిష్కరించాలని వారు డిమాండ్ చేశారు. లేనిపక్షంలో విద్యార్థులను కలుపుకొని రోడ్లపైకి వచ్చి నిరసన కార్యక్రమాలు చేపడతామని అధికారులను హెచ్చరించారు.

2వేల మంది విద్యార్థులకు పోగ్రెస్ కార్డులు ఉచితంగా అందజేత

హోళగుంద, నవంబర్16, ప్రభాతవార్త: మండల కేంద్రమైన హోళగుందలోని జిల్లా పరిషత్ హైస్కూల్ పూర్వపు విద్యార్థి మిక్కిలినేని వెంకట శివప్రసాద్ 2వేల మంది విద్యార్థులకు కార్పొరేట్ పాఠశాల స్థాయి డిజిటల్ మల్టీకలర్ ప్రింటింగ్‌తో కూడిన రూ.25వేలు విలువ గల స్టూడెంట్ పోగ్రెస్ కార్డులను జిల్లా పరిషత్ హైస్కూల్ హెడ్‌మాస్టర్ నజీర్ అహమ్మద్‌కు అందజేసినట్లు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గతంలో కూడా విద్యార్థుల కోసం నీళ్ల ట్యాంక్ తదితర సహాయ సహకారాలు అందించారని వారు పేర్కొన్నారు. పూర్వపు విద్యార్థులు ఇలాంటి కార్యక్రమాలు చేపట్టడం ద్వారా తమకు ఎంతో సంతోషం కలిగిందని వారు ఆనందం వ్యక్తం చేశారు. జిల్లా పరిషత్ హైస్కూల్ స్టాఫ్ తరుపున, స్కూల్ మేనేజ్‌మెంట్ కమిటీ తరుపున, విద్యార్థుల తరుపున ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

శ్రీ భక్త కనకదాసు జయంతి కురువ కులస్తులు ఐకమత్యంగా జరుపుకోవాలి

- ఎండిహళ్లి సర్పంచ్ సుధాకర్

హోళగుంద, నవంబర్16, ప్రభాతవార్త: శ్రీశ్రీ భక్త కనకదాసు 537వ జయంతిని మండలంలోని అన్ని గ్రామాల్లో కురువలంతా ఐకమత ్యంతో జరుపుకోవాలని ఆయన పేర్కొన్నారు. కురువ కులస్తులకు ఆరాధ్య దైవం శ్రీ భక్తకనకదాసు అన్నారు. భక్తకనకదాసు జయంతి రోజున కర్ణాటక రాష్ట్రంలో ప్రభుత్వ సెలవుగా ప్రకటిస్తారన్నారు. అలాగే స్థానిక ప్రభుత్వ సంస్థల్లో సాంస్కృతిక కార్యరక్రమాలు నిర్వహిస్తారన్నారు. మనం కూడా భక్త కనకదాసు జయంతిని ప్రతిఒక్కరు భక్తిశ్రద్ధలతో అంగరంగ వైభవంగా జరుపుకోవాలి ఆయన పిలుపునిచ్చారు.

వాహనదారులకు ఇబ్బందులు తలెత్తకుండా పనులు చేయండి

- టీడీపీ సీనియర్ నాయకుడు గాలి వీరభద్రగౌడ్

హోళగుంద, నవంబర్16, ప్రభాతవార్త: మండల కేంద్రమైన హోళగుందలోని ఊరివాకిలి వద్ద నిర్మించే డ్రైనేజీ పనుల్లో రోడ్డులో రాళ్లు, కట్టెలు, ఇసుక, కంకర వేయడం వల్ల రహదారిలో తిరిగే వాహనదారులకు, ప్రజలకు ఇబ్బందులు తలెత్తకుండా డ్రైనేజీ పనులు చేయించుకోవాలని టీడీపీ సీనియర్ నాయకుడు గాలి వీరభద్రగౌడ్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఖాళీ ప్రదేశంలో ఇసుక, కంకర రాళ్లు, ఇనుప కడ్డీలు, కట్టెలు వేసుకుని పనులు చేయాలన్నారు. మెయిన్ రహదారి ఇరువైపులా రాళ్లు, ఇసుక, కంకర వేయడం వల్ల వాహనదారులకు ఇబ్బందులు తలెత్తుతాయని వారు తెలిపారు. కావునా వాహనదారులకు ఇబ్బందులు లేకుండా పనులు చేయించాలని ఆయన పేర్కొన్నారు.

పంచాయతీ కార్యదర్శులను కించపరచిన వ్యాఖ్యలను ఉపసంహరించుకోవాలి

దేవనకొండ నవంబరు 16 ప్రభాతవార్త

పంచాయతీ కార్యదర్శులను కించపరిచే విధంగా చేసిన వ్యాఖ్యలను నంద్యాల జిల్లా కలెక్టర్ ఉపసంహరించుకోవాలని శనివారం దేవనకొండ మండల పంచాయతీ కార్యదర్శులు ఎంపీడీవో గౌరీదేవికి వినతి పత్రం అందజేశారు.నంద్యాల జిల్లా కలెక్టర్ పంచాయతీ కార్యదర్శులను ఉద్దేశించి పంచాయతీ కార్యదర్శులు డీడీవోలుగా ఉంటూ సచివాలయ సిబ్బంది ఒక మంచి పని చేయటానికి పోతే మరో పని అప్పగించి వారిపై పెత్తనం చెలాయిస్తున్నరని కలెక్టర్ వ్యాఖ్యలను ఖండించారు.పంచాయతీ కార్యదర్శుల గురించి కించపరుస్తూ,మా మనోభావాలను తీవ్రంగా దెబ్బతీసేలా అనుచిత వ్యాఖ్యలు చేసిన నంద్యాల జిల్లా కలెక్టర్ తమ వ్యాఖ్యలు వెనక్కు తీసుకోవాలని లేనిచో గౌరవ నంద్యాల కలెక్టర్ పై ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రికి,అలాగే ఉపముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్తామన్నారు.

పట్టణంలో ఉత్సహంగా కొనసాగుతున్న టిడిపి సభ్యత్వ నమోదు

: ఎంఎల్ఏ బుడ్డా రాజశేఖరరెడ్డి ఆదేశాలతో సభ్యత్వ కార్యక్రమం
: హైస్కూలు విద్యాకమిటి చైర్మన్ శివకుమార్ ఆధ్వర్యంలో సభ్యత్వ నమోదు

ఆత్మకూరు,నవంబర్16,ప్రభాతవార్త: రాష్ట్రంలో ఎన్‌డిఏ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక నిరుపేద కుటుంబాలకు సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ఏర్పాటు చేసి ఏదైన ప్రమాదం జరిగి మృతిచెందుతే ఆ కుటుంబానికి రూ.5లక్షలు వరకు భీమా సౌకర్యం కల్పించే విదంగా టిడిపి ప్రభుత్వం ముందుకు వెళ్తూందని ప్రభుత్వ హైస్కూలు విద్యాకమిటి చైర్మన్ సిహెచ్ శివకుమార్, 21వ వార్డు ఇంచార్జీ మయలూరి రమణ, టిడిపి సీనియర్ నాయకులు కాలాస్తీశ్వర్‌గౌడ్‌లు శనివారం పట్టణంలోని 58, 59 బూత్‌లలో టిడిపి సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ఇంటింటికి తిరుగుతూ ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ శ్రీశైలం నియోజకవర్గం ఎంఎల్ఏ బుడ్డా రాజశేఖరరెడ్డి ఆదేశాల మేరకు పట్టణంలోని వెంగళరెడ్డి నగర్ కాలనీలో బూత్ కన్వీనర్‌ల ఆధ్వర్యంలో టిడిపి సభ్యత్వ నమోదు కార్యక్రమం చేపట్టడం జరిగిందని అన్నారు. ప్రతి ఒక్కరు టిడిపి సభ్యత్వం పొంది రూ.5లక్షలు ప్రమాద భీమా సౌకర్యం సద్వినియోగంచేసుకోవాలని వివరించారు. ఈకార్యక్రమంలో బూత్ కన్వీనర్ సలాంబాష, టిడిపి నాయకులు, వార్డు ఇంచార్జీలు తదితరులు పాల్గొన్నారు.

చికిత్స పొందుతూ కోలుకోలేక మహిళ మృతి

హోళగుంద, నవంబర్16, ప్రభాతవార్త: మండల పరిధిలోని గెజ్జహళ్లి గ్రామంలో ఈనెల 14వ తేదిన మిరప పొలంలో కలుపు తీయడానికి వెళ్లిన కురువ అనుసూయ మధ్యాహ్నం 1గంట సమయంలో పిడుగుపాటుకు గురైంది. దీంతో అనుసూయను కుటుంబ సభ్యులు చికిత్స నిమిత్తం కర్నూలు ఓమ్ని ఆసుపత్రికి తరలించారు. మృతురాలు అనుసూయ చికిత్స పొందుతూ శనివారం మృతి చెందిందని మృతురాలి భర్త కుబేరస్వామి తెలిపారు. ఈ మేరకు కుబేరస్వామి ఇచ్చిన ఫిర్యాదు మేరకు హోళగుంద ఎస్ఐ బాలనరసింహులు కేసు నమోదు చేసి విచారణ చేపట్టారు. మృతురాలి కుటుంబ సభ్యులను ప్రభుత్వం ఆదుకోవాలని స్తానికులు కోరుతున్నారు.

విధులపట్ల నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవు

- ఐసిడిఎస్ సిడిపిఓ నాగమణి

మంత్రాలయం,నవంబర్ 16,ప్రభాతవార్త: మంత్రాలయం మండలంలోని అంగన్‌వాడి ఆయాలు తమ విధులపట్ల నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవని ఐసిడిఎస్ సిడిపిఓ నాగమణి అన్నారు.శనివారం స్థానిక ఐసిడిఎస్ కార్యాలయంలో మాధవరం క్లస్టర్ పరిధిలోని అంగన్‌వాడి ఆయాలకు ప్రత్యేకసమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా సిడిపిఓ మాట్లాడుతూ అంగన్‌వాడి టీచర్లు లేనిసమయంలో ఆయాలే పూర్తిబాధ్యత వహించాలన్నారు. పిల్లలను తీసుకురావడం,తిరిగి భద్రంగా పిల్లలను తమ ఇంటికి చేర్చడం ఆయాల బాధ్యత అన్నారు.అంగన్‌వాడిలకు వచ్చిన పిల్లలను తమసొంతపిల్లలుగా చూసుకోవాలని సూచించారు.పని సమయాల్లో అంగన్‌వాడి కేంద్రాలను ఎట్టి పరిస్థితుల్లో మూయరాదన్నారు.కావున అంగన్‌వాడి ఆయాలు తమ విధులను సక్రమంగా నిర్వహించాలని కోరారు.ఈ కార్యక్రమంలో సూపర్‌వైజర్ భాగ్యలక్ష్మిభాయి తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వం పేదలకు ఇంటిస్థలంతోపాటు ఇంటిని నిర్మాణానికి రూ.5లక్షలు మంజూరు చేయాలి

పగిడ్యాల, నవంబరు 16, ప్రభాతవార్త : రాష్ట్రప్రభత్వం నిరుపేదలైన బడుగు,బలహీన వర్గాలకు చెందిన వారికి ఇంటి స్థలాలు మంజూరుచేయడంతోపాటు ఇంటిని నిర్మాణానికి రూ. 5లక్షలు ఇవ్వాలనీ పగిడ్యాల మండలం సిపిఐ కన్వీనర్ అబ్దుల్‌మజీద్, ఆంధ్రప్రదేశ్ వ్యవసాయకార్మిక సంఘం నాయకురాలు బి.రజిత అన్నారు. శనివారం స్థానిక గ్రామసచివాలయం పంచాయితీ కార్యదర్శి ఉపేంద్రారెడ్డికి సిపిఐ, ఆంధ్రప్రధేశ్ వ్యవసాయకార్మిక సంఘం ఆధ్వర్యంలో వినతిపత్రం అందజేశారు.

ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అర్హులైన ప్రతి ఒక్కరికి ఇంటి స్థలాన్నికేటాయించి ఇంటిని నిర్మించడం కోసం రూ. 5లక్షలు మంజూరు చేయాలనీ డిమాండ్ చేశారు.ముఖ్యమత్రి చంద్రబాబు నాయుడు ఎన్నికల సందర్భంగా ఇచ్చిన వాగ్దానం నిలబెట్టుకోవాలనీ, కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చినా ఇచ్చిన వాగ్దానం పట్టించుకోకపోవడం శోచనీయమన్నారు.ఇప్పటికైనా ప్రభుత్వ కూటమి స్పందించి నిరుపేదలకు ఇంటిస్థలంతోపాటు ఇంటి నిర్మాణానికిరూ. 5లక్షలు మంజూరుచేయనీచో జనం సమీకరించి పెద్ద ఎత్తన అందోళన చేపడతామనీ వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో అబ్దుల్ మజీద్, రజిత, మురుజావలి, అబ్దుల్ రహిమాన్ తదితరులు పాల్గొన్నారు.

కోడి గ్రుడ్లు విద్యార్థులకు అందడంలేదని ఏవిఎస్ నాయకులు ఫిర్యాదు

నందికొట్కూరు,నవంబర్ 16,ప్రభాతవార్త: పట్టణంలోని జిల్లా పరిషత్ బాలికోన్నత పాఠశాలలో విద్యార్థులకు కోడిగ్రుడ్లు అందడంలేదని దీనిపై తగు చర్యలు తీసుకోవాలని ఏవిఎస్, పిఎస్ఎఫ్ విద్యార్థి సంఘాల నాయకులు ఆరోపించారు. శనివారం పాఠశాలల తనిఖీకి వచ్చిన జిల్లా విద్యాధికారి జనార్ధన్‌రెడ్డి కి వ్రాత పూర్వకంగా ఫిర్యాదు చేశారు.కోడి గ్రుడ్లు మధ్యాహ్నా భోజన నిర్వాహాకులు వండల సంఖ్యలో గ్రుడ్లను మాయం చేస్తున్నారని దీనిపై గతంలో ప్రధానోపాధ్యాయులకు ఫిర్యాదు చేసిన ఆమె పట్టించుకోలేదని ఇప్పటి కైన జిల్లా అధికారులు స్పందించి తగు చర్యలు తీసుకోవాలని వారు కోరారు. దీనిపై విచారణ చేస్తానని డిఇఓ హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎవిఎస్ రాష్ట్ర కార్యదర్శి నాగరాజు, పిఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి డక్కా కుమార్, మహేష్, రాజు,విక్రమ్,నాగార్జున తదితరులు పాల్గొన్నారు.

గ్రంథాలయాలు అధునిక సమాజానికి అవసరం

- గ్రంథాలయ అధికారిణి మద్దమ్మ

పగిడ్యాల, నవంబరు 16,ప్రభాతవార్త : గ్రంథాలయాలు అదునికి సమాజానికి అవసరమనీ గ్రంథాలయ అధకారిణి మద్దమ్మ అన్నారు. పగిడ్యాల గ్రంథాలయంలో శనివారం 57వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలలో బాగంగా గ్రంథాలయ ఉద్యమంలో పాల్గొన్నా డాక్టర్ ఎస్ఆర్ రంగనాథన్, పి.నాగభూషణం, వెంకటరమణయ్య మొదలగు చిత్రపటాలకు పూలమాలువేసి నివాళ్ళు అర్పించారు. ఈసందర్భంగా గ్రంథాలయఅధికారిణి మద్దమ్మ మాట్లాడుతూ గ్రంథాలయాలను స్థాపించడంలో డాక్టర్ఎస్ఆర్ రంగనాథన్, పాతూరి.నాగభూషణం, వెంకటరమణయ్య మొదలగు వారు గ్రంథాలయాలను స్థాపించడంలో ఎనలేని కృషిచేశారనీ వారిసేవలను చిరస్మరణీయమన్నారు. గ్రంథాలయాలు దేవాలయాలనీ, గ్రంథాలయాలు అధునిక సమాజానికి చాలా అవసరమన్నారు. రోజు గ్రంథాలయానికి రావడానికి అలవాటు చేసుకుంటే క్రమశిక్షణ, విజ్ఞానం అభివృద్ధి చెందుతారనీ గ్రంథాలయ అధికారిణి మద్దమ్మ అన్నారు. ఈకార్యక్రమంలో విద్యార్థులు పాల్గొన్నారు.

రాష్ట్ర వాల్మీకిబ్రోయ వెల్ఫేర్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్మన్‌గా కప్పట్రాళ్ళ బొజ్జమ్మ

కర్నూలు హాస్పిటల్, నవంబర్ 16, ప్రభాతవార్తః తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు టిడిపి రాష్ట్ర కార్యదర్శి ఆలూరు నియోజకవర్గ నాయకురాలు కప్పట్రాళ్ళ బొజ్జమ్మ (సుశీలమ్మ)ను రాష్ట్ర వాల్మీకి/బోయ వెల్ఫేర్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్మన్‌గా నియమించినట్లు టిడిపి జిల్లా అధ్యక్షులు పి తిక్కారెడ్డి తెలిపారు. ఈసందర్భంగా శనివారం జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాలయానికి రాష్ట్ర ప్రభుత్వం నుండి ప్రభుత్వ కార్యదర్శి డా.పోలా భాస్కర్ పంపిన జిఓ నం.125 ప్రతిని పత్రికల వారికి విడుదల చేశారు.

మూర్ఛలున్నాయని భయపడవద్దు

- డా.చల్లెపల్లి బాబురావు కన్సల్టెంట్ న్యూరాలజిస్టు కిమ్స్ హాస్పిటల్ కర్నూలు

**కర్నూల

అయోమయంలో.. వైసీపీ ..!

: కంచుకోటలో గడ్డు పరిస్థితులు.. ప్రాధేయపడ్డ ముందుకు రాని శ్రేణులు..

ఆత్మకూరు, నవంబర్ 16 ప్రభాతవార్త :
వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలకు కంచుకోటగా నిలిచిన శ్రీశైలం నియోజకవర్గం లో పదవుల పంపిణీలో ఇలాంటి ఘటననే చోటుచేసుకుంది. పదవులు ఇస్తామంటే ముందుకు రావడానికి శ్రేణులు ఆసక్తి చూపడం లేదు. మాజీ ప్రజా ప్రతినిధులు, ముఖ్య నాయకులు చరవానిలో ప్రాధేయపడిన ఫలితం శూన్యంగా మారింది. ఏ పదవి కావాలన్నా ఆ పదవి ఇస్తామంటే కూడా ముగ్గు చూపడం లేదంటే ఆ పార్టీ పరిస్థితి ఏందో ఒకసారి అందు తేలడం లేదు. అధికారంలో ఉన్నప్పుడు పదవులను అనుభవించి పార్టీని భ్రష్టు పట్టించినవారు.. నేడు అదే పదవులకు కొత్త వారిని ఆహ్వానించడం పై భిన్న స్వరాలు వినిపిస్తున్నాయి. ప్రతి గ్రామంలో రెండు లేదా అంతకన్నా ఎక్కువ వర్గాలను తయారు చేసి పార్టీని నమ్ముకున్న వారిని నన్ను నట్టేటా ముంచిన వలసవాదులను వ్యాపారస్తులను నమ్మి రాజకీయంగా ముందుకు రాలేమని వైఎస్ అభిమానులు దీనంగా వాపోతున్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత వైసీపీ శ్రేణులపై దాడులు జరిగిన స్పందించాల్సిన నాయకుడు కరువయ్యాడని పార్టీ శ్రేణుల్లో అసంతృప్తులు నెలకు ఉన్నాయి. వీళ్ళ నమ్ముకుని ముందుకు సాగితే మరోసారి దెబ్బ తినాల్సి వస్తుందని వైసీపీ శ్రేణులు భయంతో ముందుకు సాగడం లేదు. ప్రస్తుతం నియోజవర్గంలో వైసిపి రాజకీయం ముసలంగా మారిందని ఇదే ఊపుతో రాష్ట్రవ్యాప్తంగా కొత్తగా పార్టీ అధిష్టానం ఆదేశాల మేరకు జిల్లా అధ్యక్షులు రాష్ట్రస్థాయి నియోజవర్గ స్థాయి మండల స్థాయి క్యాడర్ నేతలను చేరువులు మార్పులు చేయడంతో గత మూడు రోజుల నుంచి నియోజవర్గంలో వైసీపీ పార్టీ సెకండ్ క్యాడర్ నాయకుల నుంచి ద్వితీయ శ్రేణి ల వరకు చరవాణి ద్వారా పదవులు ఇస్తాం రండి బాబు రండి అంటూ.. మాజీ ప్రజా ప్రతినిధులు వేడుకోలు నియోజవర్గంలో చర్చనీయాంశంగా మారింది. వైసీపీ సోషల్ మీడియాపై పోలీసుల డేగ కన్నుఅధికారంలో ఉన్నప్పుడు తెలుగుదేశం పార్టీ అధినేత చంద్రబాబు నాయుడు, ఆయన కుమారుడు లోకేష్, జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ పై వైసీపీ శ్రేణులు సోషల్ మీడియాలో చేసిన తప్పుడు ప్రచారాలపై ఎన్డీఏ కూటమి సీరియస్ గా పరిగణిస్తోంది. ఈ నేపథ్యంలోనే రాష్ట్రవ్యాప్తంగా తప్పుడు సమాచారం, మార్ఫింగులతో అరిచిపోయి... మహిళలను కించపరిచిన వైసిపి సోషల్

మీడియా ప్రతినిధులను అరెస్టు చేసిన నేపథ్యంలో శ్రీశైల నియోజవర్గంలో కూడా పలువురిని నిందితులుగా గుర్తించినట్లు విశ్వసనీయవర్గాల సమాచారం. ఇటీవలే ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, మంత్రి నారా లోకేష్ లతోపాటు వారి కుటుంబ సభ్యులపై అసభ్య పదజాలంతో సోషల్ మీడియాలో తప్పుడు ప్రచారం చేసిన వర్రా రవీంద్రారెడ్డి పై కేసు నమోదు చేసిన పోలీసులు విచారణలో భాగంగా శ్రీశైలం నియోజవర్గానికి చెందిన ఓ వ్యక్తిపై కూడా కేసు నమోదు చేసినట్లు తెలుస్తోంది. అతనితోపాటు పిల్ల రా అని పేరుతో సామాజిక మాధ్యమాలలో బిజెపి జనసేన టిడిపి కూటమిపై తప్పుడు అసభ్య పదజాలంతో సామాజిక మాధ్యమాలలో ప్రచారం చేసిన వ్యక్తిపై కూడా కేసు నమోదైనట్లు తెలుస్తోంది. కాగా ఆ వ్యక్తి ప్రస్తుతం పరారీలో ఉన్నట్లు కూడా విశ్వసనీయవర్గాల సమాచారం.

అసాంఘీక కలాపాలను నిర్వహిస్తే కఠిన చర్యలు : డీఎస్పీ

- మట్కా, అక్రమమద్యందారులను అదుపులోకి తీసుకున్న పోలీసులు..
- కర్ణాటక మద్యంతో పాటు మట్కా చీటీలు స్వాధీనం..
- నలుగురు అరెస్ట్..రూ.27,300 నగదు స్వాధీనం..

కోసిగి, నవంబరు 16, ప్రభాతవార్త
సమాజానికి చీడపురుగులా ఉంటున్న అసాంఘీక కలాపాలను కొనసాగిస్తే ఎలాంటి వారైన సరై కఠిన చర్యలుంటాయని ఎమ్మిగనూరు డీఎస్పీఉపేంద్రబాబు అన్నారు..శనివారం మట్కాతో పాటు అక్రమ మద్యంను విక్రయిస్తున్న నిందితులపై దాడులు చేసి పట్టుకున్నారు.. అనంతరంఎమ్మిగనూరు డీఎస్పీ ఆధ్వర్యంలో నిందితులను ప్రవేశపెట్టారు.. ఈ సందర్భంగా ఎస్ఐ చంద్రమోహన్ మాట్లాడుతూ జిల్లా ఎస్పీ బిందుమాదవ్ ఆదేశాల మేరకు, కోసిగి సిఐ మంజూనాథ్ పర్యవేక్షణలో కోసిగి బస్టాండ్ వెనుక వైపు మట్కాను రాస్తూ, అక్రమ కర్ణాటక మద్యంను విక్రయిస్తుఅసాంఘీక కార్యకలాపాలకు పాల్పడుతున్నట్లు సమాచారం వచ్చిందన్నారు..దీంతో తన సిబ్బందితో వెళ్లి దాడులు చేసామన్నారు..ఇందులోకోసిగికి చెందిన బసవరాజు, కుమ్మరి నాగరాజు, లింగారెడ్డి, పక్కిరప్ప, వెంకటేశ్ అనే వ్యక్తులు మట్కా రాస్తూ, కర్ణాటక మద్యంను విక్రయిస్తుండగానలుగురిని పట్టుకోగా వెంకటేశ్ అనే వ్యక్తి

పారిపోయినట్లు తెలిపారు.. వీరి నుండి 705 కర్ణాటక టెట్రా ప్యాకెట్లు, మట్కా చీటీలు, రూ.27,300ల నగదును, నాలుగు సెల్‌ఫోన్లను స్వాధీనం చేసుకుని అరెష్ట చేయడం జరిగిందన్నారు..దీంతో ఎమ్మిగనూరు డీఎస్పీ సమక్షంలో వీరిని హాజరుపరచడం జరిగిందన్నారు..డీఎస్పీ నేతృత్వంలో అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించినట్లు తెలిపారు..అనంతరం పట్టుకున్న అక్రమ మద్యంనుధ్వంసం చేసారు..

పాఠశాలలను ఆకస్మిక తనిఖీలు చేసిన జిల్లా విద్యాధికారి

నందికొట్కూరు,నవంబర్ 16,ప్రభాతవార్త:
పట్టణంలోని జిల్లా పరిషత్ బాలి కోన్నత పాఠశాల మరియు మండల పరిషత్ పాఠశాల (సంతపేట) లను జిల్లా విద్యాధికారి జనార్ధన్‌రెడ్డి శనివారం అకస్మిక తనిఖీలు చేశారు. నూతనంగా నిర్మిస్తున్న భవనాలను పరిశీలించి వాటి వివరాలు తెలుసుకున్నారు. మధ్యాహ్నో భోజనం పరిశీలించి నాణ్యమైన ఆహారాన్ని మెను ప్రకారం విద్యార్థులకు అందించాలని తెలిపారు. అనంతరం ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులతో సమావేశం నిర్వహించి పదవ తరగతి విద్యార్థుల యొక్క ఉత్తీర్ణత శాతం పెంచడానికి కావలసిన యాక్షన్ ప్లాన్ వివరించి అధిక శాతం ఉత్తీర్ణత రావాలని అందుకు తగిన చర్యలు తీసుకోవాలని డిఇఒ ఆదేశించారు. అనంతరం విద్యార్థులకు కోసం ఏర్పాటు చేసిన ఆపార్ యొక్క వివరాలు తెలుసుకొని విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి పి.సుభాన్ పాల్గొన్నారు.

ఆసుపత్రి మినిస్ట్రీయల్ స్టాఫ్ నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవు

–ఆసుపత్రి సూపరింటెండెంట్ డా.వెంకటేశ్వర్లు

కర్నూలు విద్య, నవంబర్ 16, ప్రభాతవార్తః
ఆసుపత్రి మినిస్ట్రీయల్ స్టాఫ ప్రతిఒక్కరి పనితీరు గురించి పరిశీలిస్తుంటానని ఏవరైనా నిర్లక్ష్యం వహిస్తే వారిపై చర్యలు తీసుకుంటామని ప్రభుత్వ సర్వజన వైద్యశాల సూపరింటెండెంట్ డా.కె వెంకటేశ్వర్లు హెచ్చరించారు. సర్వజన వైద్యశాల ధన్వంతరి కాన్ఫరెన్స్ హాల్‌లో మినిస్ట్రీయల్ స్టాఫ్‌తో సమీక్ష సమావేశం నిర్వంచినట్లు తెలిపారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ సిబ్బంది ప్రతి ఒక్కరు సమయపాలన పాటించాలని ఆసుపత్రి సిబ్బంది ప్రతి ఒక్కరు ఎఫ్ఆర్ఎస్ అటెండెన్స్ తప్పకుండా వేయాలన్నారు. సదరం నుండి వచ్చే ఫిర్యాదులను త్వరగా పరిష్కారం అయ్యేలా చూడాలన్నారు. మెడికల్ రియింబర్స్‌మెంట్ బిల్లులు ఏమైనా పెండింగ్‌లో ఉన్నవాటిని త్వరగా అయ్యేటట్టు చూడాలని సిబ్బందిని అదేశించారు. కార్యక్రమంలో డిప్యూటి సూపరింటెండెంట్ డా.శ్రీరాములు, ఆఫీస్ అకౌంటెంట్స్ కుమార స్వామి, లతీఫ్ బేగ్, ఆసుపత్రి ఏడి రమేష్‌బాబు తదితరులు పాల్గొన్నారు.

శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే చర్యలు తప్పవు

– మంత్రాలయం ఎస్ఐ మాల్య పరమేష్ నాయక్

వగరూరు(మంత్రాలయం),నవంబర్ 15,ప్రభాతవార్త:
సమాజంలో ఎవరైనా శాంతి భద్రతలకు విఘాత ం కలిగిస్తే సహిం చేది లేదని,అటువంటి వారిపై చర్యలు తప్పవని మంత్రాలయం ఎస్ఐ మాల్య పరమేష్‌నాయక్ అన్నారు.శనివారం మంత్రాలయం పోలిస్ స్టేషన్ పరిధిలోని వగరూరు గ్రామంలో పల్లెనిద్ర కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ పల్లెటూర్ల లోని ప్రజలు కులమతాలకతీతంగా కలిసి మెలసి ఉ ండాలన్నారు. బాల్య వివాహాలు చేయడం చట్టరీత్యా నేరమన్నారు. ఆన్‌లైన్ మోసాలపై జాగ్రత్తగా ఉండాలన్నారు.ఎవరుకూడా గొడవల జోలికి వెళ్ళకూడదన్నారు. ఏవైనా సమఽస్యలు ఉంటే తమదృఽష్టికి తెలపాలన్నారు. సమస్యల పరిష్కారానికి కృషిచేస్తామన్నారు.

విద్యార్థులు ప్రణాళికబద్ధంగా చదువుకోవాలి : డీఎస్పీ ఉపేంద్రబాబు

- కేజీబివిలో సైబర్ నేరాలపై డీఎస్పీ అవగాహన..

కోసిగి, నవంబరు 16, ప్రభాతవార్త
విద్యార్థులు ప్రణాళిక బద్ధంగా విద్యను అభ్యసించాలని, కసితో చదివితే ఉన్నత శిఖరాలను చేరుకోవచ్చని ఎమ్మిగనూరు డీఎస్పీ ఉపేంద్రబాబు అన్నారు..శనివారం కోసిగి సిఐ మంజునాథ్ నేతృత్వంలో, ఎస్ఐ చంద్రమోహన్ ఆధ్వర్యంలో డీఎస్పీ ఉపేంద్రబాబు స్థానిక కస్తూరీబా గాంధీ బాలికల ఉన్నత పాఠశాలలో మహిళలు, బాలికలపై జరుగుతున్న నేరాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు.. ఈ సందర్భంగా కస్తూరీబా గాంధీ పాఠశాల ప్రిన్సిపల్ షాబానా అజ్మీనా అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో డీఎస్పీ ఉపేంద్రబాబు మాట్లాడుతూ ప్రతి విద్యార్థిని ఆత్మవిశా ్వసంతో ముందుకు సాగుతూ కసితో, పట్టుదలతో చదివి పై స్థానాలకు వెళ్లాలన్నారు.. ముఖ్యంగా పోటీ ప్రపంచంలో ధీటుగా చదువుకోవాలని,పెద్దలు, ఉపాధ్యాయుల పట్ల విధేయత చూపించి తమలోని విజ్ఞానాన్ని బయటకు తీసుకురావాలన్నారు.. అంతేకాక చదువు పట్ల ఉన్న జిజ్ఞాసను పక్కదోవపట్టించే సెల్‌ఫోను ్ల వాడకాన్ని నిషేధించాలన్నారు..పక్కవారి పట్ల ప్రేమ కలిగి ఉండి తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు గొప్పగా చెప్పుకునేంత చదువుకునిఉన్నత శిఖరాలను అధిరోహించాలని సూచించారు..ఇంట్లో సొంతంగానే పనుల చేసుకుంటునే పరీక్షలకు సిద్ధం కావాలన్నారు..బాల్య వివాహాలు చేసుకోరాదని,ఒకవేళ బాల్య వివాహం జరుగుతున్న ట్లయితే వెంటనే పోలీసులకు సమాచారం అందించాల న్నారు.. పెళ్లి వయస్సు వచ్చే వరకు వివాహం చేసుకోరాదనిసూచించారు. ఇక సైబర్ నేరాలు అజ్ఞానం వల్ల కాదు, అవగాహన లోపం వల్ల జరుగుతా యన్నారు.. ఈలాంటి అవగాహన సదస్సుల ద్వారా విద్యార్థులుసైబర్ నేరాలపై అవగాహన పెంచుకుని మీ తోటి వారిని చైతన్య పరిచి సైబర్ నేరాలను అరికట్టే విధంగా ఉండాలన్నారు..ఇక ఎక్కడైన ఆడపిల్లలపై అఘాయిత్యాలు జరిగితే సహించక వెంటనే సమాచారం పోలీసులకు అందించాలన్నారు.. విద్యార్థి దశ నుండే వీటిపై అవగాహన కలిగి ఉండి ఇతరులకుఅవగాహన కల్పించాలని డీఎస్పీ కోరారు..అనంతరం పాఠశాలకు విచ్చేసిన డీఎస్పీ ఉపేంద్రబాబును కస్తూరీబాగాంధీ సిబ్బంది శాలవతో సన్మానించారు.. ఈ కార్యక్రమంలో కస్తూరీబా పాఠశాల ఉపాధ్యాయునీలు, సిబ్బంది, పోలీసులు తదితరులు పాల్గొన్నారు..

అకాలం వర్షం..!

: నేలరాలిన కోట్ల విలువ చేసే వరి పంట
: అదుకోవాలన్న రైతులు
: నష్టం వివరాలపై నివేదిక ఇస్తాం–ఎడిఎ

కోవెలకుంట్ల, నవంబరు 16,ప్రభాతవార్త
అకాలవర్షము అపార నష్టం ఇలా రైతులకు ఆరుగాలాలు పండించే రైతన్న నిత్యం నష్టాల ఊబిలో కూరుకుపోతునే ఉన్నాడు.పంట ఇళ్లలోకి చేరువరకు రైతులకు కష్టాలు తప్పడము లేదు. బంగాళాఖాతము ఏర్పడిన అల్పపీడనకు దెబ్బకు గురువారము రాత్రి కుండ పోతగా వర్షము కురువడము వరి పంట మొత్తం నేలకు ఒరిగింది.దీనితె రైతులకు జిల్లా వ్యాప్తంగా అపార నష్టము వాటిలి ంది. వాటిని కట్టలు కట్టుకోవడానిక రైతులు శ్రమించాల్సి వస్తుంది, పొరపాటున అలశ్యము చేస్తే నీటిలో వరి కమ్రు మునిగి విత్తనాలు మొలకెత్తులాయి దీనితో రైతలకు అపార నష్టము వాటిలింది.వాటిన కట్టలుగా కట్టుకోక పోతే అ గింజలను వ్యాపారులు అరకోర దరలకు అడుగుతారు. జిల్లా వ్యాప్తంగా యస్ఆర్‌బి, కెసి, తెలుగు గంగ అవుకు రిజర్వాయరు కింది పాలేరు కింద రైతులు విస్తారంగా వరి పంటను సాగు చేశారు. చేతికి వచ్చే సమయంలో అకాలం కురువ డము జిల్లా వ్యాప్తంగా రైతులకు కోట్లల్లో నష్టము వాటిలిందిన అంటున్నారు. అయితే శనివారము కోవెలకుంట్ల వ్యవ సాయ సబ్‌డివిజన్‌లో అదికారుల ఎడిఎ సుదాకరు, ఎఒ నిరంజన్‌లు మండల పరదిలోని బిజినవేముల గ్రామంలో పర్యటించి నష్టము వివరానలు ఉన్నతాదికారులకు నివేదిస్తామని చెప్పడము జరిగింది.

19న ప్రపంచ మరుగుదొడ్ల దినోత్సవం జిల్లా అంతటా అవగాహనా సదస్సులు

: కలెక్టర్ పి.రంజిత్ బాషా..

కర్నూలు, నవంబర్ 16, ప్రభాతవార్త : ఈ నెల 19 న ప్రపంచ మరుగుదొడ్ల దినోత్సవాన్ని పురస్కరించుకొని నవంబర్ 19 నుండి డిసెంబర్ 10 వరకు జిల్లా అంతటా "హమారా శౌచాలయ , హమారా సమ్మాన్" పేరుతో అవగాహన కార్యక్రమాలను నిర్వహించనున్నట్లు జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా తెలిపారు.. శనివారం కలెక్టర్ క్యాంప్ కార్యాలయంలో "హమారా శౌచాలయ హమారా సమ్మాన్" కార్యక్రమం పై ఆర్డబ్ల్యూఎస్ అధికారులతో, జిల్లా పరిషత్ సీఈఓ, పంచాయతీ రాజ్ అధికారులతో కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ "హమారా శౌచాలయ హమారా సమ్మాన్" కార్యక్రమాలను జిల్లా స్థాయి, నియోజకవర్గం, మండల స్థాయి, గ్రామ స్థాయిలలో నిర్వహించాలని, ప్రజా ప్రతినిధులు తప్పక హాజరయ్యేలా చూడాలన్నారు. గ్రామ కార్యదర్శుల ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాలు అన్ని గ్రామాల్లో, మండలాల్లో 19 న లాంచనంగా ప్రారంభం కావాలన్నారు..నవంబర్ 19 న టాయిలెట్లు మంజూరైన వారందరికి మంజూరు లేఖలు అందించాలని కలెక్టర్ తెలిపారు. సమావేశం లో జిల్లా పరిషత్ సి.ఈ.ఓ డ్వామా ఇంచార్జ్ పిడి నాసర రెడ్డి, ఆర్డబ్ల్యూఎస్ ఎస్ఈ నాగేశ్వర రావు, డిపిఓ భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

ఆదోనిలోని టిడిపి సభ్యత్వం రెన్యువల్ చేయిస్తున్న- గుడిసె కృష్ణమ్మ

ఆదోని నవంబరు 16 ప్రభాతవార్త
టిడిపి సభ్యత్వాలను తెలుగుదేశం పార్టీ మాజీ ఇంచార్జ్ మరియు టిడిపి రాష్ట్ర కార్య నిర్వహక కార్యదర్శి గుడిసె కృష్ణమ్మ ఆధ్వర్యంలో తెలుగుదేశం పార్ట్ి సభ్యత్వంను సభ్యత రెన్యువల్ కార్యక్రమాని తమ పార్టీ కార్యాలయం నందు శనివారం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో కపటి మాజీ సర్పంచ్ మాధవ,మాజీ జెడ్పిటిసి మెంబరు రాంబీంనాయుడు తదితర సభత్వాలను రెన్యువల్ చేయడం జరిగింది.అనంతరం మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ కార్యకర్తల ప్రతి ఒక్కరూ టిడిపి సభ్యత్వాన్నినమోదు చేసుకోవాలని ఒక వేళ సభత్వం ఉన్న వాళ్లయితే ఆ సభ్యత్వాన్ని రెన్యువల్ చేసుకోవాలని కోరారు.

స్క్రీనింగ్ పరీక్షలను ప్రారంభించిన జిల్లా వైద్యాధికారి

నంద్యాల హాస్పటల్,నవంబర్ 16,ప్రభాతవార్త:
పట్టణంలోని హోలీ క్రాస్ ఉన్నత బాలికల పాఠశాలలో జాతీయ ఆరోగ్య మిషన్ రాష్ట్రీయ బాల స్వాస్థ్య కార్యక్రమంలో భాగంగా జిలా ్ల వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్.ఆర్.వెంకటరమణ స్క్రీనింగ్ పరీక్షలను ప్రారంభించారు. శనివారం జరిగిన ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతు స్క్రీనింగ్‌లో ముఖ్యంగా నాలుగు విభాగాలకు సంభంధించిన నాలుగు రకాల వ్యాధులను గుర్తిస్తారని పుట్టుకతో వచ్చే లోపాలు, వ్యాధుల పోషకాహార మరియు వయస్సు పెరుగుదలలో అభివృద్ధి ఆలస్యం మొదలగు 30 రకాల తీవ్రస్థాయిలో ఉన్న వ్యాధులను గుర్తించడం కొరకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఈ కార్యక్రమాన్ని నిర్మాణత్మాకంగా అమలు చేయడానికి అవసరమైన అన్ని రకాల ఏర్పాట్లు చేసిందని, గుర్తించిన పిల్లలందరికి స్క్రీనింగ్, మెడికల్ మరియు శస్త్ర చికిత్స ల ద్వారా సహకారం అందించనున్నారని ఆయన తెలిపారు. ఈ సేవలు నంద్యాల పట్టణంలోని అంగన్వాడీ కేంద్రాలలో సుమారు 121759, 1–10 తరగతుల విద్యార్థులు, 151084 మంది పిల్లలకు స్క్రీనింగ్ చేయనున్నారని డాక్టర్.కాంతారావు నాయక్, జిల్లా రాష్ట్రీయ బాల స్వాస్థ్య కార్యక్రమము నిర్వహాణాధికారి తెలిపారు. అంగన్వాడీ కేంద్రాలలో రోజుకు 30 మందికి స్క్రీనింగ్ పరీక్షలు నిర్వహిస్తారన్నారు. కేంద్రాలలో పిల్లలకు నిర్వహించిన స్క్రీనింగ్ పరీక్షలలో గుర్తించిన వ్యాధులకు జిల్లా ఎగ్లీ ఇంటర్వెన్షన్ సెంటర్‌లో అవసరమైన వారికి చిన్న పిల్లల వైద్య నిపుణులు చెవి,కంటి,దంత, నత్తి నివారణ నిపుణులచే చికిత్సలు అంధిస్తారని ఈ సేవలను సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. స్క్రీనింగ్ చేసిన పిల్లల, విద్యార్థుల వివరాలు ఆరోగ్య సమాచారమును హెల్త్ కార్డులలో పొందు పరుస్తామని, వారి వివరాలను, సమస్యలను అంగన్వాడీ కార్యకర్తల, పాఠశాల ప్రధానోపాధ్యాయులకు, తల్లిదండ్రులకు తెలియచేస్తారని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖాధికారి డాక్టర్.శారదాబాయి, డాక్టర్.జగదీశ్‌చంద్రారెడ్డి, పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్.దివ్య తదితరులు పాల్గొన్నారు.

అపార్ నమోదులో జాప్యం చేస్తే సహించం డిఈఓ ఎస్ శామ్యూల్ పాల్

కర్నూలు విద్య, నవంబర్ 16, ప్రభాతవార్తః
ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన అపార్ నమోదులో జాప్యం తగదని నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తీసుకోవాల్సి వస్తుందని ఉపేక్షించేది లేదని డిఈఓ శామ్యూల్‌పాల్ తెలిపారు. కర్నూలు జిల్లాలో అపార్ నమోదు 85 శాతం చేరుకోవాలని ఈమేరకు డిప్యూటి డిఓలు, ఎంఈఓలు ప్రధానోపాధ్యాయులు వెంటనే ఎటువంటి సమస్య లేకుండా నమోదు శాతం పెంచాలని పేర్కొన్నారు. అపార్ నమోదుకు సంబంధించి పాఠశాలల ప్రధానోపాధ్యాయులకు ఉపాధ్యాయులకు తల్లిదండ్రులు సహకరించాలని కోరారు. ఎఫ్ ఏ–1 ఎఫ్ ఏ–2 మార్కుల నమోదు సాయంత్రం ఐదులోపు పూర్తి అవ్వాలన్నారు. పూర్తిచేయని ఉపాధ్యాయులపై సబంధిత పర్యవేక్షణ అధికారులపై శాఖపరమైన చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. ఎప్పటికప్పుడు ఎంఈఓలు, డిప్యూటి డిఈఓలు ప్రధానోపాధ్యాయులు అపార నమోదు ఎఫ్ ఏ–2 మార్కుల నమోదు విషయాలపై అయా పాఠశాలల ప్రధానోపాద్యాయులతో సమన్వయం చేసుకొని పురోగది సాధించాలన్నారు. నమోదు ప్రక్రియ వేగవంతం అవుతున్న సందర్భంలో అనుమతి లేకుండా ఏవరికి సెలవులు మంజూరు చేయబడవని వివరించారు.

టీడీపీ ప్రభుత్వానికి.. చెడ్డపేరు తేవొద్దు

- నాకు బియ్యం సమాచారం లేదంటున్న తహసీల్దార్

మిడుతూరు, నవంబర్16, ప్రభాతవార్త:
చౌక దుకాణణల ప్రజా పంపిణణ వ్యవస్థ అస్తవ్యస్తంగా తయారయ్యిందని, దానిని గాడిలో పెట్టాల్సిన బాధ్యత తహసీల్దార్‌కు ఉందని, ఆ వ్యవస్థపై నిర్లక్ష్యం వహిస్తే టీడీపీ పార్టీకి, ఎంపీ బైరెడ్డి శబరికి, ఎమ్మెల్యే గిత్త జయసూర్యకు చెడ్డపేరు వస్తుందని టీడీపీ పార్టీ నాయకులు రమణారెడ్డి అన్నారు. గత కొంతకాలంగా జరుగుతున్న బియ్యం అస్తవ్యస్త సరఫరాపై చర్యలు తీసుకోవాలని రమణారెడ్డి తమసీల్దార్ శ్రీనివాసులకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత కొంతకాలంగా బియ్యం పంపిణణ సక్రమంగా జరగడంలేదని మీ దృష్టికి తీసుకొచ్చామని, అయినా మీరు వాటిపై ప్రత్యేక దృష్టి పెట్టకపోవడం వల్లే బియ్యం పంపిణీలో కొన్నిచోట్ల సమస్యలు తలెత్తుతున్నాయన్నారు. ముఖ్యంగా పర్మినెంట్ డీలర్లపై కొందరు టీడీపీ నాయకులు ఒత్తిడి తెస్తున్నారని, దంతో అంతా గందరగోళ పరిస్థితి నెలకొందన్నారు. ఎందుకంటే బియ్యం సర్దుబాటు చేసుకోవడానికి ఒక గ్రామం నుంచి మరో గ్రామానికి అక్కడి నుంచి మరో గ్రామానికి సరఫరా చేయడం వల్ల ఎక్కడో ఒకచోట సమస్య తలెత్తడం వల్లనే ఇలాంటి పనులకు పూనుకోవాల్సి వస్తుందన్నారు. తహసీల్దార్ లేదా సంబంధిత రెవెన్యూ అధికారులు చౌక దుకాణాలపై తనిఖీలు లేకపోవడం వల్ల ముఖ్యంగా చూసి చూడనట్లు వదిలేయం వల్ల సమసయలు తలెత్తుతున్నాయన్నారు. ఇటీవల తెరపైకొచ్చిన బియ్యం సర్దుబాటు, ఎక్కడి నుంచి వచ్చాయి, ఎక్కడికి వెళ్లాయి, అనే విషయంపై రమణారెడ్డి తహసీల్దార్‌ను ప్రశ్నించగా నాకు ఎలాంటి బియ్యం గురించి సమాచారంలేదని తహసీల్దార్ తేల్చి చెప్పారు. అసలు చౌక దుకాణాల్లో బియ్యం కొరత ఎందుకు వస్తుంది? అధికారులు ఈరోజు ఉంటారు రేపు వెళ్తారు, ప్రజల మద్యన ఉండేది మేము,

ప్రజల కోసం పని చేయాల్సింది మేము, వ్యవస్థ నాశనం అయ్యే పనులకు అధికారులు మద్దతు ఇవ్వరాదన్నారు. ఉప ముఖ్యమంత్రి పవన్‌కళ్యాణ్ పంచాయతీ నిధులు మంజూరు చేసి క్షేత్ర స్థాయిలో గ్రామీణ ప్రాంతాల్లో అభివృద్ధి కోసం కష్టపడుతుంటే స్థానికంగా పర్సంటేజీల కోసం పనులను ఇతర కాంట్రాక్టర్లకు అప్పజెప్పడం వల్లవారు నాణ్యతగా పనిచేయడంలేదని, దీంతో భవిష్యత్‌లో ప్రజలకు సమాధానం చెప్పాల్సిన బాధ్యత మనపై ఉంటుందన్నారు.ఇదే పరిస్థితి కొనసాగితే తెలుగుదేశం ప్రభుత్వానికి చెడ్డపేరు వస్తుందని, ప్రజా పంపిణీ వ్యవస్థ ఐ ప్రత్యేక దృష్టి పెట్టి చక్కదిద్దాల్సిన పరిస్థితి అధికారులపై ఉందని ఆయన కోరారు. మీరు వెంటనే స్పందించి డీలర్ల సమస్య పరిష్కరించకుంటే జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు చేస్తామని ఆయన అన్నారు.